




https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 64 | కర్నూలు | ఆదివారం 30 మార్చి 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi







# ఆదర్శం కోసం పుట్టిన పార్టీ టిడిపి

**టిడిపిలో కార్యకర్తలే ఫస్ట్..తరవాతే నాయకులు**

**మనమంతా వారసులమే కానీ..నాయకులం కాము**

**పార్టీ ఆవిర్భావ వేడుకల్లో చంద్రబాబు వెల్లడి**



అమరావతి,మార్చి 29(శ్రీచక్ర) ఒక మహనీయుడి విజన్ తెలుగుదేశం పార్టీ అని... ఎన్టీఆర్ వంటి వ్యక్తి మళ్లీ పుట్టరని టిడిపి అధినేత, సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఒక ఆదర్శం కోసం పుట్టిన పార్టీ టీడీపీ అని చెప్పుకొచ్చారు. పార్టీ పెట్టిన 9 నెలల్లో అధికారంలోకి వచ్చిన ఏకైక పార్టీ టీడీపీ అని అన్నారు. యువతను రాజకీయాల్లోకి తెచ్చిన నేత ఎన్టీఆర్ అని తెలిపారు. పార్టీకి మనమంతా వారసులమని.. పెత్తందారులం కాదన్నారు. 'నేను కూడా పార్టీకి అధ్యక్షుడిని.. టీమ్ లీడర్‌ను మాత్రమే. నా చుట్టూ తిరిగితే పదవులు రావు.. క్షేత్రస్థాయిలో పనిచేస్తేనే పదవులని అన్నారు. టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేళ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బాబు మాట్లాడారు. పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీలో కార్యకర్తలే ఫస్ట్.. తర్వాతే నాయకులన్నారు. మంచికి మంచిగా ఉంటా.. లేదంటే తాట తీస్తానని హెచ్చరించారు. ఎవరు తప్పు చేసినా శిక్షించాల్సిందే అని అన్నారు. పార్టీలో కొత్తవాళ్లు, పాతవాళ్లు కలిసి పనిచేయాలని సూచించారు. కార్యకర్తలు హుషారుగా ఉంటే పార్టీకి ఓటమి ఉండదన్నారు. కార్యకర్తల్లో జోష్ తగ్గినప్పుడే ఇతర పార్టీలకు కొమ్ములొస్తాయన్నారు. తన జీవితంలో ఓటమిని అంగీకరించనని.. ఏపీని అభివృద్ధి చేసి నెంబర్ 1గా నిలబెడతానని స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్తకు న్యాయం చేసే బాధ్యత తనదన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసేవారికి అండగా ఉంటానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. రాష్ట్రంలో యువతకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుభవార్త చెప్పారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న డీఎస్సీపై సీఎం కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్‌లో మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. అలాగే మేలో తల్లికి వందనం పథకం అమలులోకి తీసుకువస్తామని తెలిపారు. అంతేకాకుండా రేపు మరో చరిత్రకు శ్రీకారం చుట్టబోతున్నామని చెప్పారు. పేదరికం లేని సమాజం కోసం పీ4, మార్గదర్శి - బంగారు కుటుంబం తీసుకొస్తున్నామని తెలిపారు. సంపద సృష్టించాలి.. ఆ సంపద పేదలకు చేరాలనేదే తన లక్ష్యమని స్పష్టం చేశారు. పేదరిక నిర్మూలనకు అందరూ సహకరించాలని కోరారు. జనాభా పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇద్దరు పిల్లలకు తక్కువ కాకుండా కనాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. టీడీపీని లేకుండా చేయాలని చాలా మంది చూశారని.. టీడీపీని నాశనం చేయాలనుకున్నవారు కాలగర్భంలో కలిసిపోయారన్నారు. పార్టీని స్థాపించిన ముహూర్త బలం చాలా గొప్పదని తెలిపారు.తెలుగువారు ఉన్నంత రకు టీడీపీ ఉంటుందని వెల్లడించారు. తెలుగువారికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన జెండా టీ-డీపీ అని అన్నారు. అన్ని వర్గాలకు టీ-డీపీ న్యాయం చేస్తుందని చెప్పారు. బీసీలంటే సమాజానికి వెన్నెముక అని గుర్తించిన పార్టీ టీ-డీపీ అని.. పదవుల్లో అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. పార్లమెంట్‌లో ప్రధాన ప్రతిపక్షంగా పనిచేసిన పార్టీ టీ-డీపీ అని.. చరిత్రలో టీ-డీపీ నాటి స్వర్ణయుగం అని చెప్పుకునే రోజులు వస్తాయని అన్నారు. ఏపీని అప్పుల కుప్పగా మార్చి వెళ్లారని మండిపడ్డారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని నిలబెట్టాలని ఆలోచించామని.. రాష్ట్రం కోసం జనసేన, బీజేపీతో జతకట్టామని తెలిపారు. 93 శాతం స్ట్రయిక్ రేట్‌తో అద్భుత విజయం సాధించామని.. నాడు టీ-డీపీ చేసిన పనులతో ఇప్పుడు తెలంగాణ నెంబర్ వన్‌గా ఉందన్నారు. ఐటీ- విప్లవాన్ని తీసుకొచ్చింది తెలుగుదేశం పార్టీయే అని చెప్పుకొచ్చారు. 83 రోజుల్లో కోటి సభ్యత్వాలు చేసిన ఏకైక పార్టీ టీడీపీ అని అన్నారు. 43వ ఆవిర్భావ వేడుకల్లో పలువురు మంత్రులు, పార్టీ ఎంపిలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ క్రమంలో మంగళగిరి పార్టీ కార్యాలయంలో పండగవాతావరణం నెలకొంది.




# తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన టిడిపి

**అడిపి అడ్రస్‌ను సవాల్ చేసిన వారే కనుమరుగు**

**కోటిమంది సభ్యత్వం కలిగి ఉండడం సామాన్యం కాదు**

**కేంద్రమంత్రి రామ్మోమన్ నాయుడు**

న్యూఢిల్లీ,మార్చి 29(శ్రీచక్ర)): తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని.. కూటమి ప్రభుత్వ ఆలోచనలు ప్రజలకు వివరించాలని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. దేశ చరిత్రలో ఎన్నో పార్టీ వచ్చాయని.. పోయాయి కానీ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన పార్టీ టీడీపీ అని చెప్పారు. తెలుగుదేశం పార్టీ తనకు కన్నతల్లితో సమానమని అన్నారు. బడుగు, బలహీన వర్గాలకు సీఎం చంద్రబాబు టీడీపీలో సముచిత స్థానం కల్పించారని ఉద్ఘాటించారు.



దేశంలో చరిత్రలో నిలిచిపోయేలా కోటి మంది సభ్యత్వాలతో నడుస్తున్నది అంటే దానికి కారణం యువనేత లోకేష్ అని తెలిపారు.రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కోసం చంద్రబాబు ఆధ్వర్యంలో కృషి చేస్తామని ఉద్ఘాటించారు. టీడీపీ అడ్రస్‌ను సవాల్ చేసిన వ్యక్తులే ప్రస్తుతం చరిత్రలో అడ్రస్ లేకుండా పోయారని అన్నారు. తమ కుటుంబానికి రాజకీయంగా అవకాశాలు కల్పించింది టీడీపీ మాత్రమేనని స్పష్టంచేశారు. కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ రథసారథులని... వారి సంక్షేమం కోసం కృషి చేస్తామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఒక ప్రాంతీయ పార్టీగా ఎన్నో విజయాలు సాధించి.. జాతీయ రాజకీయాల్లో టీడీపీ కీలక పాత్ర పోషించిందని తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నేత  తెలుగుదేశం పార్టీ గుర్తింపు తెచ్చిందని చెప్పారు. ఒక ప్రాంతీయ పార్టీ జాతీయ స్థాయిలో ప్రధాన ప్రతిపక్షంగా ఎదిగిన ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కుతుందని అన్నారు. ఒక ప్రాంతీయ పార్టీలో కోటిమంది సభ్యత్వాలు తీసుకోవడం సామాన్యమైన విషయం కాదన్నారు. కార్యకర్తలకు కేవలం టీడీపీ పార్టీలో మాత్రమే గుర్తింపు లభిస్తుందని తెలిపారు.రాబోయే కాలంలో రాష్ట్ర ప్రయోజనాల కోసం అందరూ కలిసి కష్టపడి పనిచేయాలని సూచించారు. రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని... దానికోసం కార్యకర్త స్థాయి నుంచి ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు.

# జగన్‌కు స్కాంలు మాత్రమే తెలుసు.. ఆదినారాయణ రెడ్డి విసుర్లు



కడప:(శ్రీచక్ర) మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిపై జమ్మలమడుగు బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. వైనాట్ 175 అని 11స్థానాలకు దిగజారిపోయారని.. మళ్లీ పోటీచేస్తే ఆ ఉన్న 11సీట్లు కూడా వైసీపీకి రావని విమర్శలు చేశారు. ఏపీలో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని ఉద్ఘాటించారు. జగన్ చేసిన అప్పుల దరిద్రమే ఈ పథకాల అమలుకు ఆలస్యం అవుతుందని చెప్పారు. ఎన్నో సంక్షేమ పథకాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందని ఉద్ఘాటించారు. భవిష్యత్ ఎన్నికల్లో అవినాష్‌ను ఎంపీగా, జగన్‌ను ఎమ్మెల్యేగా ఓడిస్తానని అన్నారు. జగన్‌కు స్కీంలు తెలియవు.. స్కాంలు మాత్రమే తెలుసునని ఆరోపించారు. జగన్, అవినాష్‌లు లోపలకు పోయే టైమ్ ఆసన్నమైందని ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి హెచ్చరించారు.'జగనన్నను చూసి అధికారులు పరిగెత్తారని అవినాష్ చెప్పడం విడ్డురంగా ఉంది. ఉన్నది లేనట్లు లేనిది ఉన్నట్లు చెప్పడంలో వాళ్లు దిట్టలు.. మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సీబీఐ విచారణ జరిగింది.. జగన్, అవినాష్‌లకు అంతా తెలుసు. అవినాష్ రెడ్డికి వివేకా కేసులో ప్రమేయం లేదా. పాడా నిధులు రూ. 800 కోట్లు వాడుకున్నారు. చిత్రావతి నీళ్లు పులివెందులకే చేరలేదు. అయిదు రోజుల క్రితం జగన్‌పై నేను చేసిన వాఖ్యలపై ఎంపీ అవినాష్ స్పందించారు. నన్ను బాగా గమనిస్తున్నారు. వాళ్ల కుటుంబ సభ్యులు చనిపోతారని మాకేమైనా ముందే తెలుసా. వచ్చిన ప్రతిసారి రెండేళ్లలో మళ్లీ అధికారంలోకి వస్తానని అంటున్నావ్..నువ్వు కేసుల్లో ఇరుక్కున్నావు. వివేకా హత్య మీకు తెలిసి జరిగింది కాదా..మీరు మీరు కొట్లాడుకొని మామీద పడి చచ్చారు ఎందుకు.. అయిదు రోజులు నేను కనపడటం లేదని.. క్లబ్‌లో ఉంటాడని వారు ఆరోపించారు. రూ. 800 కోట్ల పాడా నిధులు వాడుకుని బిల్లులు చెల్లించలేదు. కడపకు నువ్వు ఏమి చేశావ్... కడపకు జేఎస్‌డబ్ల్యూ ఆధ్వర్యంలో స్టీల్ ఫ్యాక్టరీ రాబోతుంది. 30ఏళ్లు నువ్వు వచ్చేది లేదు.. సచ్చేది లేదు. మీరిందరూ ఇంట్లో లెక్క ఒక్క పైసా బయటకు తీయరు.. సాయం చేయరు. ఆ పథకాలు అవినాష్ రెడ్డికి ఏమైనా తెలుసా..గత జగన్ ప్రభుత్వంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఇవ్వ లేదు. ఇప్పుడు అమలు చేస్తున్నాం. ముందు వివేకా హత్య కేసులో మీరు ముద్దాయిలు కాదని తేల్చండి' అని ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి సవాల్ విసిరారు.

# చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా 43వ టిడిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





చంద్రగిరి (శ్రీచక్ర)తిరుపతి రూరల్ మండలం తనపల్లి వద్ద చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని  ఆధ్వర్యంలో టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా పులివర్తి నాని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం జెండాను ఎగరవేసారు ఆ తరువాత కూటమి ప్రభుత్వం నాయకులకు, కార్యకర్తలకు స్వీట్లు పంచిపెట్టారు.ఈ సందర్భంగా పులివర్తి నాని మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ప్రధాన ప్రాంతీయ పార్టీలలో ఒకటి అని అన్నారు.తెలుగుదేశం పార్టీని నందమూరి తారక రామారావు 1982 మార్చి 29న స్థాపించారు అని తెలిపారు.తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడాలనే నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించారు అని పార్టీని స్థాపించి అతి తక్కువ సమయంలోనే పార్టీలోని అధికారంలోకి తీసుకువచ్చిన ఘనత నందమురి తారక రామారావుకు చెల్లుతుందని కొనియాడారు. జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి  నారా చంద్రబాబు నాయుడు  తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడాలని విప్లమైన మార్పులు తీసుకొవచ్చారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ టిడిపి ఘనతను దశ దిశల వ్యాపింప చేస్తున్నారని కొనియాడారు.

# మయన్మార్‌కు వెళ్లిన భారత్ రెస్క్యూ టీం

హైదరాబాద్: (శ్రీచక్ర) భారీ భూకంపాలతో మయన్మార్, థాయ్‌లాండ్‌లు వణిపోతున్నాయి. అక్కడి ప్రజల జీవనవిధానం అస్తవ్యస్తంగా మారింది. ఇప్పటివరకు మయన్మార్‌లో 1000 మందికి పైగా మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రకృతి విపత్తుతో అల్లాడిపోతున్న ఆ దేశానికి సాయం చేసేందుకు మరోసారి భారత్ ముందుకొచ్చింది. 80 మంది ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని అక్కడికి పంపనుంది. ఈ విషయాన్ని సంబంధిత అధికారులు వెల్లడించారు. మరోవైపు మయన్మార్‌లోని పరిస్థితిపై స్పందించిన ప్రధాని నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా ఆందోళన వ్యక్తంచేశారు. మృతులకు సంతాపం తెలిపారు. మయన్మార్ సీనియర్ జనరల్ మిన్ అంగ్ హ్లైంగ్‌తో ఈ విషయంపై మాట్లాడారు. అక్కడి పరిస్థితిని భారత్ ప్రభుత్వం తెలుసుకుందన్నారు. ఈ ఘటనపై విచారం వ్యక్తంచేస్తున్నామన్నారు. బాధిత కుటుంబాలకు సానుభూతి తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో మయన్మార్‌కు భారత్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మానవతా సాయం, సహాయక చర్యల్లో పాల్గొనేందుకు ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని తరలించామని పేర్కొన్నారు. బాధిత దేశానికి మేము అండగా ఉంటాం అని హామీ ఇచ్చారు.



# టిడిపి ఆవిర్భావం రోజు చంద్రబాబు ఎక్కడ

**కాంగ్రెస్‌లో ఉంటూ..మామ ఎన్టీఆర్‌పై పోటీ చేస్తానన్నారు**

**మాజీమంత్రి అంబటి రాంబాబు సెటైర్లు**

గుంటూరు,మార్చి 29(శ్రీచక్ర): టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవాలను పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్న వేళ మాజీమంత్రి అంబటి రాంబాబు చంద్రబాబుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. నిజమైన తెలుదేశం కార్యకర్తలకు, అభిమానులకు శుభాకాంక్షలు అని తెలిపారు. టీడీపీ తెలుగు ప్రజలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తేవటానికి పుట్టిన పార్టీ అని చెప్పారు.. ఆయన చెప్పిన చరిత్ర మామూలు చరిత్ర కాదు.. టీడీపీ ఆవిర్భవించిన రోజు చంద్రబాబు కాంగ్రెస్ జెండా మోస్తున్నారు.. ఇందిరాగాంధీ ఆజ్ఞాపిస్తే ఆయన మామ చంద్రబాబు మీదే పోటీ చేస్తా అన్నాడు.. ఎన్టీఆర్ పెట్టిన టీడీపీ జెండా పక్కన భారతదేశంలో ఉన్న అన్నీ పార్టీల జెండాలు పెట్టారు.. అధికారంలో లేనప్పుడు సూపర్ సిక్స్ అన్నారు.. వచ్చాక చేయలేమంటున్నారు.. చంద్రబాబు ఊసరవెల్లి రాజకీయాలకు పెట్టింది పేరు.. చంద్రబాబు జైల్లో ఉన్నప్పుడు వణికిపోయిన లోకేష్.. నాలుగుసార్లు ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు తాను చేసిన గుర్తుంచుకునే పని చెప్పగలరా.. వైఎస్ఆర్ మీ కన్నా తక్కువకాలం చేసినా ఆయన పేరు చెబితే అనేక  ఏమీ గుర్తు రాదు.. ఈ పార్టీ కాదు ఇంకొక పార్టీ వీటిని తోసేస్తాడు.. రెండెకరాల చంద్రబాబు రెండువేల కోట్లకు పడగలెత్తాడు..చంద్రబాబు కుమారుడు కాబట్టే లోకేష్ మంత్రి అయ్యాడు..

# సంపాదకీయం

## విశ్వావసు ఉగాదికి స్వాగతం !

యుగం ఆరంభం కనుక ఉగాది అన్న అనర్థంలో కొత్త సంవత్సరానికి ఉగాది అని పిలుచుకోవడం పరిపాటి అయ్యింది. మన తిథి, వార, నక్షత్రాలు, గణాలు అన్నీ కూడా ఉగాదితోనే మొదలవుతాయి. అందుకే తెలుగువారికి ఉగాది చాలా ప్రత్యేకమైన పండగ అని చెప్పవచ్చు. చైత్రశుక్ల పాడ్యమినాడు విశాలవిశ్వాన్ని బ్రహ్మదేవుడు సృష్టించాడు కనుక సృష్టి ఆరంభించిన సంకేతంగా ఉగాది జరుపుకుంటామని అంటారు. ఈ విశ్వావసునామ సవంత్సరం.మొత్తంగా 60 వసంతాలు ఉంటాయి. ప్రభవతో మొదలై 60 ఏళ్ల తర్వాత మళ్లీ ప్రభవ వస్తుంది. ప్రస్తుతం మనం విశ్వావసులోకి ప్రవేశిస్తున్నాం. ఉగాది అంటే యుగారంభం అని పురాణ ప్రవచనం. మనకు కొత్త వత్సరం ఉగాదితోనే ప్రారంభం అవుతుంది. బ్రహ్మదేవుడు ఇదే రోజున విశ్వాన్ని సృష్టించాడని పురాణోక్తి. భారతీయ సంప్రదాయం ప్రకారం చైత్ర శుక్ల పాడ్యమి నాడు.. అంటే ఉగాది రోజున సృష్టి జరిగిందని పురాణ ఐతిహ్యం. వేదాలను హరించిన సోమకుని వధించి మత్స్యావ తారి యైన విష్ణువు వేదాలను బ్రహ్మకు అప్పగించిన శుభతరుణ పురస్కారంగా విష్ణువు ప్రీత్యర్థం 'ఉగాది' ఆచరణలోకి వచ్చిందన్న పురాణ ప్రచారం కూడా ఉంది. ఏది ఏమైనా జడప్రాయమైన జగత్తులో చైతన్యాన్ని రగిలించి మానవాళిలో నూతనాశయాలను అంకురింప చేసే శుభదినం ఉగాదిని చూడాలి. శిశిర ఋతువు ఆకురాలు కాలం. శిశిరం తరువాత వసంతం వస్తుంది. చెట్లు చిగుర్చి ప్రకృతి శోభాయమానంగా వుంటుంది. కోయిలలు కుహూకుహూ అని పాడుతాయి.ఉగాది రోజు నుండే తెలుగు సంవత్సరం మొదలవుతుంది కాబట్టి ఇది తెలుగువారి మొదటి పండుగ. ఉగాది అని చెప్పాలి. ఉగాది రోజున కొత్తగా పనులు ప్రారంభించుట పరిపాటి. అయితే ద్వాదశ రాసులు ఎలా ఉన్నా ఉగాది నుంచి అంతా మంచే జరుగాలని కోరుకుంటూ ముందుకు సాగడం ఆనవాయితీగా వస్తోంది. చైత్ర శుక్ల పాడ్యమి రోజున బ్రహ్మదేవుడు తన సృష్టి ముగించాడనీ, అదే యుగారంభమనీ చెబుతారు. అయితే, ఆ రోజునే సృష్టి ప్రారంభమయిందనీ అందుకే ఆ రోజు యుగాదిగా పరిగణన పొందిందనీ అంటారు. ఉగస్య ఆది అనేదే ఉగాది. ఉగ అనగా నక్షత్ర గమనం.జన్మ ఆయుష్షు అని అర్థాలు. వీటికి 'ఆది' అనగా మొదలు ఉగాది. అనగా ప్రపంచం జన్మ ఆయుష్షులకు మొదటిరోజు కనుక ఉగాది అయింది. ఇంకొకవిధంగా చెప్పాలంటే, 'యుగం' అనగా రెండు లేక జంట అని కూడా అర్థం. ఉత్తరాయణ, దక్షిణాయనములనబడే ఆయన ద్వయ సంయుతం యుగం సంవత్సరం కాగా, ఆ యుగానికి ఆది యుగాది అయింది. అదే సంవత్సరాది. ఉగాది వసంతాలకు గల అవినాభావ సంబంధం, సూర్యునికి సకల ఋతువులకు ప్రాతః సాయంకాలాది త్రికాలములకు ఉషాదేవత యే మాతృస్వరూపం. ఆ రోజున ప్రాతః కాలమున లేచి ఇళ్లు, వాకిళ్లు, శుభ్ర పరచుకుంటారు. ఇంటి గుమ్మాలకు మామిడి తోరణాలు కట్టి అలంక రిస్తారు. తలంటి స్నానం చేసి, కొత్త బట్టలు ధరించి, ఉగాది పచ్చడితో దినచర్య ప్రారంభిస్తారు. ఉగాది పచ్చడి ఈ పండుగకు ప్రత్యేకమైంది. షడ్రుచుల సమ్మేళనం. తీపి, పులుపు, ఉప్పు, కారం, చేదు, వగరు అనే ఆరు రుచులు కలసిన ఉగాది పచ్చడి తెలుగువారికి ప్రత్యేకం. సంవత్సరం పొడుగునా ఎదురయ్యే మంచి చెడులను, కష్ట సుఖాలను సంయమనంతో స్వీకరించాలన్న సందేశాన్ని ఉగాది పచ్చడి మనకు తెలియజేస్తుంది.. విశ్వావసు నామ సంవత్సరం ఆదివారం నాడు వస్తోంది. కాబట్టి రాజు సూర్యుడుగా పరిగణించాలి. సూర్యుడు మేషరాశిలోకి సంక్రమించే వారాన్ని బట్టి మంత్రిని, సింహరాశిలోకి ప్రవేశించే వారం ఆధారంగా సేనాధిపతిని, కర్కాటక సంక్రమణం చేసే వారాన్ని బట్టి సస్యాధిపతిని, ధనూరాశిలోకి వచ్చే వారం ఆధారంగా ధాన్యాధిపతిని, మిథున సంక్రమణ జరిగే వారాధిపతిని అర్ఘాధిపతిగా, తులలో ప్రవేశించే రోజును బట్టి రసాధిపతిని, మకరరాశిలో ప్రవేశించే వారం ఆధారంగా నీరసాధిపతిని.. ఇలా నవ నాయకులను నిర్ణయిస్తారు. సూర్యుడు.. ఆరుద్ర నక్షత్రంలోకి ప్రవేశించే వారం అధిపతి ఆధారంగా మేఘాధిపతిని నిర్ణయిస్తారు. నవనాయకులను బట్టి.. సంవత్సర ఫలితాలను పంచాగకర్తలు అంచనా వేస్తారు. సంవత్సరాది ఏ వారం వస్తుందో.. ఆ వారానికి అధిపతిని రాజుగా నిర్ణయిస్తారు. రాజు, మంత్రి, సేనాధిపతి పరిపాలనను నిర్ణయిస్తారు. సస్యాధిపతిని బట్టి వర్షపాతం, ధాన్యాధిపతిని బట్టి ధాన్యవృద్ధి, అర్ఘాధిపతిని ఆధారంగా నవ్వులు, మినుములు మొదలైన వాటి దిగుబడి, మేఘాధిపతి ఆధారంగా వర్షాలు, పంటలు ధరలు, రసాధిపతిని బట్టి పులుపు, చేదు మొదలైన పదార్థాల ధరల హెచ్చుతగ్గులు నిర్ణయిస్తారు. ఉగాది అంటేనే రానున్నకాలానికి విషయాలు తెలుసుకునే అవకాశం ఉంటుంది. కాలచక్ర పరిభ్రమణం ఆధారంగా నవనాయకుల నిర్ణయం జరుగుతుంది. ఆ విశేషాలను జ్యోతిషశాస్త్రం తెలియజేస్తుంది. ప్రతి సంవత్సరానికీ రాజు, మంత్రి, సేనాధిపతి, సస్యాధిపతి, ధాన్యాధిపతి, అర్ఘ్యాధిపతి, మేఘాధిపతి, రసాధిపతి, నీరసాధిపతి అని తొమ్మిదిమంది నాయకులు ఉంటారు. వీరినే నవనాయకులు అంటారు. ఇక ఇళ్లలో కూడా పంచాంగానికి పూజలు చేయడం కూడా ఆనవాయితీగానే వస్తోంది. చంద్రుడి నక్షత్ర యోగాన్ని అనుసరించి చాంద్రమానం, సూర్య సంక్రమణాల ప్రకారం సౌరమానం, గురూదయాన్ని ఆధారంగా చేసుకొని బార్హస్పత్య మానం లెక్కిస్తారు. ఎవరి పరంపరాగతమైన, ప్రాంతాను సౌర మానాలు వారికి ప్రమాణాలు. ఇందులో వైరుధ్యాలేమీ లేవు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు,

తెలుగువారి ఆత్మగౌరవం కోసం పుట్టిన పార్టీ టీడీపి,
ఎన్నో సంక్షోభలు చూసి ఎన్నో కష్టాలు దాటుకుని వచ్చింది తెలుగుదేశం పార్టీ,
గత ఐదేళ్లలో రాక్షస పాలనలో ఇబ్బంది పడి అధికారంలోకి తీసుకొచ్చిన కార్యకర్తలే నా దేవుళ్ళు,
వైసీపీ నాయకులతో మిలాఖత్ ఉన్నవారు జాగ్రత్త ఉండాలి,
టీడీపి 43వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి వెల్లడి,
పార్టీ సీనియర్ నాయకులకు ఘనంగా సన్మానం





,ఎమ్మిగనూరు,మార్చి,29( శ్రీ చక్ర):-పేదల జీవితాల్లో వెలుగు నింపిన ఘనత తెలుగుదేశం పార్టీది అని, టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు ఆశ సాధన కోసం సీఎం చంద్రబాబు నాయుడు ముందుకు పోతున్నారని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి కార్యకర్తలు నాయకులు నడుమ పార్టీ జెండాను ఆవిష్కరించి, దివంగత ఎన్టీఆర్, మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డిల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయం నుండి సోమప్ప సర్కిల్ వరకు నాయకులు కార్యకర్తలు కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్తలు, నాయకులను ఎమ్మెల్యే శాల్వా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి సినిమా మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమం, కోటి సభ్యతలతో, మూడు వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసి కూటమిని అధికారంలోకి తీసుకోరావడానికి పాటు పడిన వ్యక్తి రాష్ట్ర మంత్రి నారా లోకేష్ అన్నారు. ఎమ్మిగనూరు అభివృద్ధిలో పద్మశ్రీ మాచ?మాచాని సోమప్పకు నిజమైన వారసుడు నా తండ్రి మాజీ మంత్రి బి.వి మోహన్ రెడ్డి అభివృద్ధిని పరుగులు పెట్టించారన్నారు. ఎన్టీఆర్ కు అన్యంగా శిష్యుడుగా బీవీ మోహన్ రెడ్డి ఉంటే, చంద్రబాబు, నారా లోకేష్ కు ఆశీర్వాదాలతో తాను ముందుకు పోతున్నానన్నారు. గత వైసిపి రాక్షస పాలనలో ప్రతి కార్యకర్త ఇబ్బందులు పడ్డారని, ఆ ఇబ్బందులు లెక్కచేయకుండా కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి కార్యకర్తలు తీసుకొచ్చారన్నారు. కూటమిపాలనలోనే అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరిని కలుపుకొని పోతాం ఎవరికి ఏ లోటు రాకుండా న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రి నారా లోకేష్ ఏ కార్యకర్తలకు కష్టం వచ్చినా ఇబ్బందులు రాకుండా వెంటనే చర్యలు తీసుకుంటున్నారు అన్నారు. సీఎం చంద్రబాబు గారు ఎమ్మిగనూరు పై ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్లో, మరో పక్క అభివృద్ధిలో ఎమ్మిగనూరు టాప్ లిస్టులో ఉందన్నారు. అతి త్వరలోనే ఎమ్మిగనూరు నియోజకవర్గం లో ప్రతి పల్లె పల్లెను, ప్రతి వార్డును పర్యటించి 11 నెలల పాలనలో ఏం చేశామో ప్రజలకు తెలియజేస్తామన్నారు. ఎమ్మిగనూరు ప్రజల గురించి, వివిధ సమస్యల గురించి అసెంబ్లీలో గళం విప్పిన సంగతి అందరికీ తెలిసిందే అన్నారు. అతి త్వరలోనే వంద పడకల ఆసుపత్రి ప్రారంభిస్తామని, పల్లె పల్లెకు శాశ్వత తాగునీరు కోసం ప్రాజెక్టును మంజూరు చేస్తానన్నారు. స్థానిక సంస్థల్లో తిరుగులేని మెజారిటీతో గెలిపించాలన్నారు. వైసీపీ నాయకులతో మిలాఖత్ ఉన్నవారు జాగ్రత్త ఉండాలి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వేర్వేరు ప్రాంతాల్లో ఉగాది

## ద్రావిడుల నుంచి మారాఠీలకు చేరిక



బాసర,మార్చి29(ఆర్ఎన్ఎ): భారతీయ పండగల పరమార్థమే వేరు. కాలమానం ప్రకారం, ప్రకృతికి దగ్గరగా పండగల పరమార్థం ఉంటుంది.ఉగాది పండుగను ద్రావిడ భాషలు మాట్లాడే ప్రజలు మరాఠీ ప్రాంతానికి వ్యాప్తి చేసారు. అక్కడ ఈ పండుగ గుడిపడ్వాగా పేరుపొందింది. హిందువులకు అత్యంత శ్రేష్ఠమైన ఈ ఉగాది ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర తదితర ప్రాంతాల్లో విశేషంగా జరుపుకుంటారు. ఆంధ్ర, కర్ణాటకల్లో ఉగాదిగా పరిగణిస్తే మహారాష్ట్రలో 'గుడిపాడ్వా' పేరుతో పిలుస్తారు. తమిళులు 'పుత్తాండు' అనే పేరుతో, మలయాళీలు 'విషు' అనే పేరుతోను, సిక్కులు 'వైశాఖీ' గానూ, బెంగాలీలు 'పొయ్లా బైశాఖ్' గానూ జరుపుకుంటారు. అయితే పండుగను నిర్వహించడంలో పెద్దగా తేడాలు లేవనే చెప్పవచ్చును.ఉగాది రోజున పంచాంగ శ్రవణం జరుపుట ఆనవాయితీగా వస్తుంది.ఆ సంవత్సరంలోని మంచి చెడులను, కందాయ ఫలాలను, ఆదాయ ఫలాయాలను, స్థూలంగా తమ భావిజీవిత క్రమం తెలుసుకొని దాని కనుగుణమైన నిర్ణయాలు తీసుకోవటానికి ఇష్టత చూపుతారు.ఇట్లు ఉగాది పండుగను జరుపుకుంటారు. ఉగాది సంప్రదాయాను సారంగా రైతులను గౌరవించే వేడుకగా చెప్పడం జరిగింది. రైతులతో పాటుగా తెలుగు వారు ప్రతిఒక్కరు కూడా తమదిగా భావించే పండుగ ఉగాది పర్వదినం. ఇక పోతే కాలానుగుణంగా పరిశీలిస్తే వసంత ఆగమనానికి, కొత్త చివుళ్లకు సంకేతంగా చెప్పుకోవాలి. ఉగాది నుంచే వసంతోత్సవాలు నిర్వహించడం సంప్రదాయంగా వస్తోంది. అంతేగాక ప్రకృతికి సంబంధం కూడా దాగి ఉంటుంది. మన సంప్రదాయం, పండగల వెనుక పరమార్థం తప్పకుండా ఉంటుంది. అంతేగాకుండా ప్రతి పండగ వెనకా ఓ సామాజిక చైతన్యం కూడా కనిపిస్తుంది. ఉగాది పండగ ఉత్సాహ, ఉల్లాస భరిత వాతావ రణంలో జరుపుకునే చేదుతీపిల కలయిక. కొత్తచిగుర్లు వేస్తున్న తరుణమిది. వసంతాన్ని స్వాగతిస్తూ సర్వత్రా ఆనందమయ సుఖజీవనాన్ని కలిసి కట్టుగా గడపాలన్నది ఉగాది లక్ష్యం. సంవత్స రానికి ఆరు ఋతువులుగా కాలమానాన్ని వెల్లడిస్తోంది.. నాటి ఋషులు కాలమానాన్ని తొమ్మిది విధాలుగా విభజించారు. ప్రస్తుతం అయిదు కాలమానాలే ప్రాచుర్యంలో ఉన్నాయి. వాటిలో చాంద్రమాన, సూర్య మానాలు ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి. సూర్య, చంద్రుల సంచారాన్ని బట్టి ఈ మానాలు ఏర్పడ్డాయి. కాలక్రమంలో యుగాది అనే మాట ఉగాదిగా ప్రాచుర్యం పొందింది. 'ఉగం' అంటే నక్షత్ర సంచారం. అది మొదటి నక్షత్రమైన అశ్వినితో ప్రారంభమవుతుంది. శ్రీ విష్ణోత్తర పురాణాన్ని అనుసరించి... భూమధ్య రేఖ పైనుంచి చైత్ర శుక్ర పాడ్యమి అశ్వని నక్షత్రంలో సూర్యుడు ఉదయించాడు. అదే యుగా రంభం అని వేద, పురాణాలు చెప్పాయి. చాంద్రమానాన్ని అనుసరించేవారు తెలుగువారు, కన్నడిగులు, మహారాష్ట్ర వాసులు, మరికొన్ని ప్రాంతాలవారు ఈ రోజును ఉగాది సంవత్సరాదిగా పండుగ జరుపు కొంటున్నారు. ఆ రోజునే వసంత ఋతువు ప్రారంభం కావడం సంవత్సరాదికి మరో విశేషం. కొత్త సంవత్సరం ఆరంభ మైనప్పుడు... దాన్ని ఎలా పాటించాలో కూడా ఆనాడే ఋషులు నిర్ణయించారు. విధి విధానాలను స్పష్టంగా చెప్పారు. ఆ ప్రకారం... ప్రాతఃకాలంలో తైలాభ్యంగన స్నానం చెయ్యాలి. దైవాన్ని ఆరాధించే సమయంలో నూతన పంచాంగాన్ని పూజించాలి. ఉగాది పచ్చడి నివేదించాలి.ఆయుర్వేద పరంగా ఇది గొప్ప ఔషధం. దీని వల్ల ఏడాది కాలం వాత, పిత్త, కఫ దోషాలు దరి చేరవని ఆయుర్వేదం చెబుతోంది. ఇంట్లో కానీ, దేవాలయాలలో కానీ పంచాగ శ్రవణం చేయాలి. మిగిలిన పండగలకన్నా ఉగాది ఎంతో ప్రత్యేకమైంది. సాధారణంగా పర్వదినాలన్నీ ఏదో ఒక దేవత లేదా దేవుడి పూజలకి సంబంధించి ఉంటాయి. ఉగాది ఇందుకు పూర్తి భిన్నంగాఉంటుంది. ఉగాది మనిషి జీవనంలో కీలకంగా, మూలకంగా ఆవిర్భవించింది. అంతేకాదు ఈ పర్వదినం పునరుజ్జీవనానికి సంకేతం. అప్పటివరకు మోడుబారిన చెట్లు, తీగెలు ఉగాది రాకతో మళ్లీ చిగురించి పూలు, కాయలతో కళకళలాడినట్లు కష్టనష్టాలతో కుంగిపోతున్న మనిషి జీవితం ధైర్యంతో, ఆశతో ముందుకుసాగాలనే సందేశాన్ని అందిస్తుంది. సంవత్సరం తొలిరోజున ప్రతివ్యక్తీ శుభమే కలగాలని కోరుకుంటూ నిష్కల్మష హృదయంతో, ఆనంద పరవశ భావంతో ఉండటం సహజం. అలాంటి సంతోషవేళ తీసుకునే నిర్ణయం కూడా మంచి నిర్ణయమే అవుతుంది. షడ్రుచులు, పంచాంగ శ్రవణం, తీపివంటకాలు ఇవన్నీ కూడా మన బాధలను మరచి జీవితాన్ని కొత్తగా ఆరంభించ డానికి కొత్తగా ఆలోచించడానికి దోహదపడే చర్యలుగా గుర్తించాలి.ఈ సద్భావన ఉద్భవానికి పంచాంగ శ్రవణం దోహదం చేస్తుంది. కొత్త సంవత్సరం అంటే మనమంతా ఇక కొత్తగా ముందుకు సాగాలని అనుకోవడం. అలా ప్లవనామ సంవత్సరం అందరికీ శుభఫలితాలు ఇవ్వాలని కోరుకుందాం. మార్పు కోరుకునే సందర్భంలో అంతా కొత్త ఆలోచనలతో ముందుకు సాగాలని కోరుకోవడం సహజం.

# ఆదిత్యహృదయ పఠనం ఆరోగ్యకరం

## పంచాంగ శ్రవణంతో కాలగతుల వెల్లడి

యాదగిరిగుట్ట,మార్చి29 ): ఏ మతంలో లేనన్ని పండగలు ఆచారాలు హిందూ సంప్రదాయంలో ఉన్నాయి. ఉగాది అనగానే ముందుగా స్ఫురణకు వచ్చేది పంచాంగ శ్రవణం. పండగ రోజు సాయంత్రం దేవాలయాల్లో జరిగే పురాణ శ్రవణం వినడం వల్ల కూడా సామాజిక సమభావన స్ఫూర్తి కలుగుతుంది. ఇక తిథి, వార, నక్షత్ర, యోగ, కరణాలు- అనే అయిదు అంగాలను జ్యోతిషశాస్త్ర రీత్యా గణించిన గ్రంథమే 'పంచాంగం'. సంవత్సర ఆరంభంలో గ్రహ, నక్షత్ర, వారాదులు అనుసరించి కాలగమనాన్ని తెలుసుకోవడమే పంచాంగ శ్రవణం. నిత్యం అనుష్ఠానం చేసుకొనేటప్పుడూ దేశ, కాల సంకీర్తన అనే సంప్రదాయం ఉంది. ఆ సమయంలో మనం ఉన్న ప్రాంతం; అక్కడి నది, పర్వతాల ప్రస్తావన; దేశ సంకీర్తన; ఆనాటి తిథి, వార, నక్షత్రాది స్మరణ కాల సంకీర్తన ఉంటుంది. అనునిత్యం ఈ సంప్రదాయాన్ని పాటించడం వల్ల, ఆ రోజుకు సంబంధించిన కాలభాగాలు జ్ఞప్తిలో ఉంటాయి. ఉగాదినాడు నూతన సంవత్సర ఆరంభాన్ని కాలస్వరూపుడైన భగవంతుడి ఆరాధనతో పవిత్రంగా ఆచరించడం భారతీయుల సంప్రదాయం. వివిధ వ్యాధులు దాడి చేస్తున్న క్రమంలో ఉగాది రోజు ఆదిత్యహృదయ పఠనం మంచిదని ఆర్యోక్తి. ఈ యేడు విశ్వాసవసు ఆదివారం రావడం,రాజు సూర్యుడు కావడం వల్ల సూర్యారాధన మంచిదని పండితులు చెబుతున్నారు. ఇది మనిషిలో శక్తికి కారణమవుతుందన్నారు. సూర్యోదయంతో మన ఉగాది ప్రారంభం రోజు ఆదిత్యహృదయ పఠనం మంచిదని పెద్దల ఉవాచ. ఉత్సాహం, ఆశాభావం, దేశహిత కాంక్షతో నూతన వత్సర విశ్వావసును స్వాగతిద్దాం. సమస్త ప్రాణికోటికి జీవన శక్తిని, ఆరోగ్య భాగ్యాన్ని ప్రసాదించే ప్రత్యక్ష దైవం సూర్యనారాయణుడు. ఆయనకు రవి, భాస్కరుడు, దినమణి, దివాకరుడు, ఆదిత్యుడు ఇలా అనేక పేర్లు ఉన్నాయి. అవన్నీ సూర్యుడి ప్రాభవాన్ని తెలియజేస్తాయి. సూర్య మహిమను 31 శ్లోకాల్లో 'ఆదిత్య హృదయం' పేరిట వాల్మీకి మనకు అందజేశారు. ఇది రామాయణం 'యుద్ధకాండ'లో ఉంది. రామరావణ యుద్ధాన్ని ఆకాశం నుంచి దేవతలు, మహర్షులు, గంధర్వులు ఉత్కంఠగా చూస్తుంటారు. వారిలో అగస్త్య మహర్షి ఉంటాడు. తపోశక్తితో పరమేశ్వరుడి అనుగ్రహం పొందిన రావణుణ్ని సంహరించడం ఎలా అని ఆలోచిస్తూ రాముడి వద్దకు వెళతాడు. వెళ్ళి ఆదిత్య హృదయాన్ని ఉపదేశించడంతో, దాన్ని రాముడు పఠించి యుద్ధంలో విజయం సాధిస్తాడు

# రంజాన్ ప్రార్థనలకు ఏర్పాట్లు

## పాతబస్తీలో భారీ బందోబస్తు

హైదరాబాద్,మార్చి29(ఆర్ఎన్ఎ): రంజాన్ పండుగ సందర్భంగా నగరంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈనెల 31న ఈదుల్ ఫితర్ ప్రత్యేక ప్రార్థనలు చేయడానికి భారీ సంఖ్యలో ముస్లింలు తరలిరానున్న మీరాలం ఈద్గా, మక్కామసీదు, పాతబస్తీలోని చౌక్ మసీదు, వజీర్అలీ మసీదు, హఫీజ్డంకా మసీదు, అఫ్జల్గంజ్ జామా మసీదు, సిద్దిఅంబర్ బజార్ మసీదులతోపాటు మాసాబ్ట్యాంక్లోని హాకీ స్టేడియం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సెవెన్ టూంబ్స్, లంగర్హౌజ్, సికింద్రాబాద్, మాదన్నపేట్, కొత్తపేట్, కులీకుతుబ్షా స్టేడియం, ఎన్టీఆర్ స్టేడియంలతో పాటు వివిధ ఈద్గాలు, మైదానాల్లో ప్రత్యేక నమాజ్లు సాగుతాయి. రంజాన్ పండుగ భారత్లో సోమవారం జరుగనుందని సమాచారం. తెలంగాణలో కూడా అదేరోజు జరపాలని మతపెద్దలు నిర్ణయించారు. పండగ నిర్ధారణకు హేతువైన నెలవంక దర్శనంతో ఈదుల్ ఫితర్కు సిద్ధం అవుతారు. ఈ క్రమంలో సోమవారం రోజున పండుగను జరుపుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. స్లిం ఉలేమాలు, ముఫ్తీలతో కూడిన రుహితే హిలాల్ కమిటీ నిర్ణయం మేరకు దీనిని జరుపుకుంటారు. వివిధ ప్రాంతాల నుంచి చంద్రవంకకు సంబంధించి సమాచారం సేకరించారు. సూర్యుడు అస్తమించిన తరువాత రాష్ట్రంలోని వివిధ జిల్లాలు, పొరుగు రాష్ట్రాలకు చెందిన పలు ప్రాంతాల నుంచి ముస్లింలు ఫోన్లు చేసి చంద్రవంక దర్శనం గురించి తెలుసుకుంటారు. ఈ విషయాన్ని ధ్రువీకరించకున్న తరువాత కమిటీ పండగ ఏరోజు జరుగుతుందని ప్రకటిస్తారు. సౌదీఅరేబియా, దుబాయ్ తదితర గల్ఫ్దేశాల్లో కూడా ఇదే పద్ధతిన జరుపుకనే అవకాశాలు ఉన్నాయి.



శ్రీచక్ర



## జిల్లా ప్రజలకు ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి టీజీ భరత్



కర్నూలు, మార్చి 29:(శ్రీచక్ర): రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రివర్యులు టి.జి. భరత్ జిల్లా ప్రజలకు ఉగాది, రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు నూతన సంవత్సరాది శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా మంత్రి రాష్ట్ర, జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియచేశారు.. ప్రజలకు అన్నీ శుభాలు కలగాలని, విజయాలు సిద్ధించాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ ఏడాది సమృద్ధిగా వానలు కురవాలని, పంటలు బాగా పండాలని, రైతులకు మేలు కలగాలని, అన్ని వర్గాల ప్రజలూ ఆనందంగా ఉండాలన్నారు. కొత్త సంవత్సరంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, పల్లెల్లో, పట్టణాల్లో ప్రతి ఇల్లూ కళకళలాడాలని మంత్రి ఆకాంక్షించారు. అలాగే మానవాళికి హితాన్ని బోధించే పండుగ రంజాన్ పండుగ అని, సామరస్యానికి, సుహృద్భావానికి, సర్వమానవ సమత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక రంజాన్ పండుగ అని, ఈ సందర్భంగా మంత్రి ముస్లిం సోదరుల కు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ముస్లిం సోదరుల కఠిన ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అని, ముస్లిం సోదర, సోదరమణులందరూ రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని, అల్లాహ్ దీవెనలతో రాష్ట్ర ప్రజలకు సకల శుభాలు కలగాలని మంత్రి పేర్కొన్నారు..

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి -ఎస్సై శివాంజులు



మంత్రాలయం, మార్చి 29, (శ్రీచక్ర) :వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని మంత్రాలయం ఎస్సై శివాంజలు డ్రైవర్లకు సూచించారు. శనివారం మండల కేంద్రమైన మంత్రాలయంలోని రాఘవేంద్ర స్వామి ముఖ ద్వారం ముందు ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనాదారుడు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అలాకాకుండా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రాఘవేంద్ర స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ఆటోలు అడ్డదిడ్డంగా నడపడం వల్ల ఇబ్బందులు పడుతున్నారన్నారు. క్రమ పద్దతిలో ఆటోలు పెట్టుకొని , భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని ఆటో యజమానులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ లో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు

## ఘనంగా టీడీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ

మంత్రాలయం, మార్చి 29, (శ్రీచక్ర) : మండల కేంద్రమైన మంత్రాలయం లో టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు టీడీపీ మండలధక్ష్యులు పన్నగా వెంకటేష్ స్వామి , క్లస్టర్ ఎల్లరెడ్డి , బిసి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు అమర్నథ్ రెడ్డి అధ్వర్యంలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. ముందుగా రాఘవేంద్ర కూడలిలో ఏర్పాటు చేసిన టీడీపీ జెండా కట్ట పై టీడీపీ పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి , జెండా ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం కోసమే స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , యువ నేత విద్యా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు నాయకత్వం లో తెలుగుదేశం పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చిందన్నారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించికొని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా మీడియా కోఆర్డినేటర్ విజయ రామిరెడ్డి, మైనార్టీ జిల్లా కార్యదర్శి వగరూరు అబ్దుల్,చెట్నిపల్లి తిక్కస్వామి గౌడ్, యూనిట్ ఇన్ చార్జి వట్టేప్ప నరసింహులు, ఈరన్న,సున్నం రామకృష్ణ,యస్ సి సెల్ జిల్లా కార్యదర్శి యోబు,చెట్నిపల్లి రవి, మాలపల్లి భీమన్న ఆచారి,సూగురు మాజీ సర్పంచ్ ఈరన్న, సుజ్ఞాన్నాం ,నవకోటి నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# పెద్దకడుబూరులో ఘనంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు,

## జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి ఆదేశాల మేరకు పార్టీ జెండా ఆవిష్కరణ,



పెద్దకడబూరు, మార్చి, 29 (శ్రీ చక్ర): కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి ఆదేశాల మేరకు అన్ని మండలాల్లో జెండా ఆవిష్కరణ జరగాలని ఆదేశాలతో పెద్దకడుబూరు మండలంలో జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. బడుగుబలహీనవర్గాలపార్టీతెలుగుదేశ ంపార్టీ అని తెలిపారు.పెద్దకడబూరు మండలంలోని తెలుగుదేశం పార్టీ జెండాను మండల టిడిపి నాయకులు ఇంద్రసేనారెడ్డి ఆవిష్కరించారు. పెద్దకడబూరు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, తెలుగు ప్రజల ఆరాధ్యదైవం నందమూరి తారక రామారావు 1982, మార్చి 29న టిడిపి పార్టీని ప్రారంభించారు. అప్పటివరకు రాష్ట్రాన్ని ఏకపక్షముగా పాలిస్తున్న కాంగ్రెసు పార్టీకి ప్రత్యమ్నాయముగా ఒక ప్రాంతీయ పార్టీ ఉండాలనే ఆశయముతో ఎన్టీ రామారావు స్థాపించారని తెలిపారు.బడుగు బలహీన వర్గాలు కోసం పనిచేయడానికి పెట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలిపారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలుగుదేశం పార్టీ ఏకైక ముఖ్యమైన జాతీయ పార్టీ అని తెలిపారు. పెద్దకడబూర్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో శనివారం ఉదయం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు, పేద ప్రజలకు సేవ చేయడానికి, బడుగు బలహీన వర్గాలు కోసం ఏర్పాటు చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని మండల టిడిపి నాయకులు అన్న?అన్నారు. రాష్ట్ర అభివృద్ధి,అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యం అని తెలిపారు. పార్టీ 43 వ వసంతాలు పూర్తి చేసుకొని 44 వ వసంతంలోకి అడుగు పెడుతున్న శుభ సందర్భంగా కార్యకర్తలకు టిడిపి మండల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. తర్వాత మండల టిడిపి నాయకులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి ముఖ్య నాయకులు దశరథ రాముడు,ఇంద్రసేనారెడ్డి, నీలకంఠరెడ్డి,మబ్బు ఆంజనేయ, కటికే మహబూబ్ సాబ్, ఐ టిడిపి నాయకులు కురువ కృష్ణ, ఐ టీడీపీ నాయకులు ఎండి.షఫీ, దస్తగిరి, రంగన్న, యోహన్ తదితర టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థినీలు అపరిచితుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

## కర్నూలు ఫ్యామిలీ కోర్ట్ జడ్జి టి.లీలావతి






కర్నూలు లీగల్, మార్చి 29 (శ్రీ చక్ర): న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం పెంచికలపాడు గ్రామంలోని గవర్నమెంట్ హైస్కూల్ లో "పోక్సో యాక్ట్ " పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అధితిగా కర్నూలు ఫ్యామిలీ కోర్ట్ జడ్జి టి.లీలావతి హాజరై మాట్లాడుతూ విద్యార్థినీలు అపరిచితుల పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. పిల్లలకు, మహిళా పోలీస్ లకు, అంగన్వాడీ కార్యకర్తలకు పోక్సో యాక్ట్ పై అవగాహన కల్పించారు. పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు పడతాయని తెలిపారు. 18 సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడకుండా పోక్సో యాక్ట్ ఉపయోగ పడుతుందని అన్నారు. పోక్సో కేసులను త్వరిగ పరిష్కరించేనీదుకు ప్రత్యేక కోర్ట్ ఉందని తెలిపారు. చిన్నారులకు ఏమైన సమస్య వస్తే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్. 1098కి కాల్ చేయాలన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు, మహిళా పోలీస్ లు ఈ చట్టం గురించి ప్రజలలో అవగాహనా కల్పించాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. ఈ సదస్సులో ఐసీడీస్ సూపర్ వైజర్ విజయలక్ష్మి, హెడ్ మాస్టర్ సాయి లీలా, టీచర్స్ విజయ కుమార్, పద్మావతి, అనురాధ, శ్రీలక్మి, నిక్షన్, శ్రీదేవి పాల్గొన్నారు.

# తుది అంకానికి పన్ను వసూళ్లు

## శనివారం ఒక్క రోజే రూ.2.44 కోట్ల పన్ను వసూళ్లు

## 50% వడ్డీ రాయితీ వినియోగానికి మిగిలింది రెండు రోజులే

## బకాయిదారులు ఆలస్యం చేయకుండా పన్నులు సత్వరమే చెల్లించాలి

## నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు వెల్లడి



కర్నూలు, మార్చి 29 (శ్రీచక్ర): కర్నూలు నగరపాలక సంస్థ పన్ను వసూళ్లను విస్తృతం చేసింది. ఈ నెల 31తో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో, ఆస్తి పన్నులు, తాగునీటి కొళాయి ఛార్జీల వసూళ్లు విస్తృతం చేపట్టారు. మొండి బకాయిదారులపై కఠినంగా వ్యవహరిస్తూ, షాపులు సీజ్, తాగునీటి సరఫరా నిలిపివేస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రికార్డు స్థాయిలో ఆస్తి, ఖాళీ స్థలం పన్నులు మంగళవారం ఒక్కరోజే రూ.2.18 కోట్లు వసూలు అయినట్లు నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే తాగునీటి కొళాయి చార్జీలు రూ.26 లక్షలు వసూలు చేసినట్లు కమిషనర్ పేర్కొన్నారు. మిగిలిన బకాయిదారులు జాప్యం చేయకుండా సత్వరమే పన్నులను చెల్లించాలని, 50% వడ్డీ రాయితీ సోమవారంతో ముగుస్తుందని పేర్కొన్నారు. ఆది, సోమవారాల్లో ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు నగరపాలక కార్యాలయంలోని పన్ను వసూళ్ళ కేంద్రంతో పాటు ప్రత్యేక కౌంటర్లు తెరిచే ఉంటాయన్నారు

# పెద్దకడుబూరు మండల సిపిఐ కార్యదర్శి వీరేశ్ పై కేసు నమోదు



,పెద్దకడబూరు,మార్చి, 29 (శ్రీ చక్ర):– పెద్ద కడుబూరు మండల కార్యాలయంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ గీత ప్రియదర్శిని పై తన రెవెన్యూ కార్యాలయ సిబ్బంది చూస్తుండగానే దుర్బసలాడి,భయభ్రాంతులకు గురి చేస్తూ నా విధులకు ఆటంకం కలిగించడంతోనే పోలీస్ స్టేషన్లో వెళ్లి ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఇలాంటి వారు తహసిల్దార్ విధులకు ఆటంకం కలిగిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వో గీత ప్రియదర్శిని పోలీసులకు ఫిర్యాదు చేశారు. మండల సిపిఐ కార్యదర్శి వీరేష్ పై పలు సెక్షన్ల అయిన 132,324,(4),79,351,(2) కింద కేసులు నమోదు చేసినట్లు ఏఎస్ఐ. శివరాములు తెలిపారు.

# ఓబులాయిపల్లి ఎంపీపీఎస్ స్కూల్లో ఘనంగా ముందస్తు ఉగాది వేడుకలు

(చేజర్ల– )చేజర్ల మండలం ఓబులాయిపల్లి హరిజన కాలనీలోని ఎంపీపీఎస్ స్కూల్లో ముందస్తుగా శ్రీ విశ్వావసునామ ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి డి.సి. మస్తానయ్య పాల్గొని విద్యార్థులకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశం మత, సంస్కృతుల సమ్మేళన భూమి అని, ఇక్కడ ప్రజలు అన్ని పండుగలను ఐక్యంగా జరుపుకుంటారని విద్యార్థులకు వివరించారు. ఉగాది పండుగను భారతీయ కాల గణనలో కొత్త సంవత్సరానికి సూచికగా భావించారని, ఈ రోజున ఉగాది పచ్చడి భుజించడం జీవితం లోని శుభాశుభాలను సమానంగా స్వీకరించడాన్ని సూచిస్తుందని తెలిపారు.అనంతరం విద్యార్థులకు ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. పాఠశాల ప్రాంగణంలో ఉత్సాహంగా నిర్వహించిన ఈ వేడుకల ద్వారా పిల్లలు ఉగాది పండుగ ప్రాముఖ్యతను గురించి అవగాహన పొందారు.

## పారా లీగల్ వాలంటీర్ లకు చట్టాలపై అవగాహన






కర్నూలు లీగల్,మార్చి29(శ్రీచక్ర): రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు శనివారం జిల్లా న్యాయసేవా సదన్ లో పారా లీగల్ వాలెంట్రీస్ కు చట్టాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి, శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్ లు మాట్లాడుతూ న్యాయ సేవల సహాయం కోసం మరియు న్యాయ సేవల విస్తృత ప్రచారం కోసం పారా లీగల్ వాలంటీర్స్‌ను ఉపయోగించుకుంటామన్నారు. వారి విధులు, వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. పోక్సో యాక్ట్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలోప్యానెల్ న్యాయవాదులు, ప్యారా లీగల్ వాలెంటీర్స్ పాల్గొన్నారు.

# పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను కాపాడుకుంటా

## -టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవంలో..

## ఇన్ చార్జ్ ఎన్ రాఘువేంద్ర రెడ్డి

మంత్రాలయం, మార్చి 29(శ్రీచక్ర) : తెలుగుదేశం పార్టీ కోసం కష్ట పడి పని చేసిన ప్రతి కార్యకర్తను కాపాడు కుంటానని మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ఇన్ చార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం టీటీడీ 43వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రాఘవేంద్ర కూడలిలో మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలసి ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం టీడీపీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేను తెలుగు వాడిని నాది తెలుగుదేశం పార్టీ అంటూ సరిగ్గా 43 సంవత్సరాల క్రితం దివంగత నేత ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారు.ఆతరువాత మన రెండు తెలుగు రాష్ట్రాల దిశ దశ మార్చి రాష్ట్రపతుల నియమకలలో కీలక పాత్ర పోషించి మన సీఎం చంద్రబాబు నాయుడు జాతీయస్థాయిలో తెలుగుదేశం పార్టీ పేరు వినిపించిన ఘనత మన నాయకుడికే దక్కింది అన్నారు. మరి ఇప్పుడు తెలుగుదేశం పార్టీ మూడవతరం నాయకుడు మన నారా లోకేష్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను కాపాడుకోవడానికి ప్రత్యేక సంక్షేమ విభాగాన్ని ఏర్పాటు చేసిన మానవతవాది అని తెలియజేశారు. రాఘవేంద్ర స్వామి సాక్షిగా మంత్రాలయం నియోజకవర్గం లోని తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్త కుటుంబాన్ని మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు మన యువ నాయకులు ఐటీ ఠ విద్యా శాఖ మంత్రి గారు లోకేశ్ బాబు ఆశీస్సులతో అందర్నీ కాపాడుకుంటనాని మి అందరికి మాటా ఇస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి లక్ష్మయ్య , జిల్లా అధికార ప్రతినిధి చవిడి వెంకటేష్ , మంత్రాలయం టౌన్ నాయకులు అశోక్ రెడ్డి, వరదరాజులు, గోపాల్ రెడ్డి,హనుమంతు రెడ్డి,ఎస్సీ సెల్ విజయ్ కుమార్,డేవిడ్, శివ, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



శ్రీచక్ర
ఆదివారం 30-03-2025

# కోట లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కోట మార్చి 29 (శ్రీ చక్ర): టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా శనివారం కోట మండలంలోని తిరుపతి పార్లమెంట్ మైనారిటీ అధ్యక్షులు షేక్.జలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో టీడీపీ పార్టీ 43 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు.ఈ మేరకు తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 42 సంవత్సరాలు పూర్తిచేసుకుని 43వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా మండల పరిధిలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద జెండాను ఆవిష్కరించారు.అనంతరం విద్యానగర్ లో తిరుపతి జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు వాకా.విజయభాస్కర్ రెడ్డి, బందిల.రఘురామ్ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు.అదేవిధంగా గూలి పంచాయతీ పరిధిలో టిడిపి సీనియర్ నాయకులు లక్కు. రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సీనియర్ నాయకులు మాట్లాడుతూ సినిమా రంగంలో ఎంతో బిజీగా ఉన్నా నందమూరి తారక రామారావు నాటి కాంగ్రెస్ నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు టీడీపీని స్థాపించారని అన్నారు.ఎన్టీఆర్ రాజకీయాల్లోనే కాకుండా సినిమా రంగంలో కూడా ఎనలేని కీర్తి సాధించారని,ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని చెప్పారు.పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఘనత టీడీపీకి దక్కిందన్నారు.ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్,కోకర్ల మధు యాదవ్, ధారా సురేష్,మారంరెడ్డి శ్రీధర్ రెడ్డి, శంషుద్దీన్,మ(క్రి)పోలయ్య,తూపిలి రాధాకృష్ణారెడ్డి,తదితర టిడిపి నాయకులు,కార్యకర్తలు,టిడిపి పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను నిర్మూలించాలి

## కోట తాహాసిల్దార్ కే.జే జే రావు




కోట మార్చి 29 (శ్రీ చక్ర): బాల్య వివాహాలను నిర్మూలించాలని కోట తాహాసిల్దార్ కటారి. జయ జయ రావు అన్నారు.ఈ సందర్భంగా శనివారం కోట మండలం చిట్టేడు గ్రామం గిరిజన కాలనీ నందు సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని తాహాసిల్దార్ జయ జయ రావు ఆధ్వర్యంలో జరిగింది. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. గిరిజనల అభివృద్ధి కోసం నిరంతరం ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి, అవగాహన కల్పించాలని ప్రభుత్వం ఈ విధానం తీసుకొచ్చిందని అని అన్నారు. ముఖ్యంగా పిల్లలను బాగా చదివించాలని,చదువుకోవడంవల్లరాబోవురోజుల్లోమంచి భవిష్యత్తుఉంటుందని అన్నారు. అంతేకాకుండా బాల్య వివాహాలను ప్రోత్సహించకూడదని,వాటి వల్ల వచ్చే పలు రకాల ఇబ్బందులు మరెన్నో ఉన్నాయని అన్నారు.పక్కా గృహాలను నిర్మించుకోవడానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ మధులత,కోట ఎస్సీ బాలికల హాస్టల్ వార్డెన్ టి.ఉషారాణి,అంగన్వాడి సూపర్వైజర్ కవిత,టిడిపి సీనియర్ నాయకులు చంద్రశేఖర్,తదితరులు ఉన్నారు.

# గూడలి లో టీడీపీ పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం



కోట మార్చి 29 (శ్రీ చక్ర) : కోట మండలంలోని గూడలి పంచాయతీలో సీనియర్ టీడీపీ నాయకులు లక్కు.రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టీడీపీ పార్టీ జెండాను ఆవిష్కరించారు.అనంతరం లక్కు.రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ టీడీపీ పార్టీ ప్రజలకు మరెన్నో రకాలుగా ఉపయోగపడిందన్నారు.దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు పాలనలో బడుగు,బలహీన వర్గాల కు పలు సంక్షేమ పథకాలను అమలు చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలోగూడలిపంచాయతీసీనియర్ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# చెందోడు లో టీడీపీ పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం

కోట మార్చి 29 (శ్రీ చక్ర ): కోట మండలంలోని చెందోడు పంచాయతీ లో తిరుపతి జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు వాకా. విజయభాస్కర్ రెడ్డి,సీనియర్ టీడీపీ నాయకులు బందిల.రఘురామ్ ఆధ్వర్యంలో టీడీపీ పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టీడీపీ పార్టీ జెండాను ఆవిష్కరించారు.అనంతరం తిరుపతి జిల్లా కార్యనిర్వహక అధ్యక్షులు వాకా.విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ టీడీపీ పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమాన్ని జరుపుకోవడం సంతోషదాయకంగా ఉందన్నారు. అంతేకాకుండా టిడిపి పార్టీ యొక్క ముఖ్య ఉద్దేశాలను స్థానికులకు వివరించారు.ఈ కార్యక్రమంలో చెందోడు పంచాయతీ సీనియర్ టిడిపి నాయకులు మొగిలిగుంట.వెంకటేశ్వర్లు,చల్లా. వెంకటేశ్వర్లు, చల్లా.పుట్టయ్య,కాకు. కోటేశ్వరరావు,గోపి,తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.




# శ్రీ ప్రగతి లో ఆంగ్ల భాష శిక్షణ తరగతుల ముగింపు వేడుక







కోట మార్చి 29 (శ్రీ చక్ర) : నేటి ఆధునిక యుగంలో ఆంగ్ల భాష యొక్క ప్రాముఖ్యతనెరిగి గత 6 నెలలుగా శ్రీ ప్రగతి విద్యానికేతన్ పాఠశాలలో మ్యాక్ స్పీడ్ చెన్నై వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హలో ఇంగ్లీష్ ప్రోగ్రామ్ ముగింపు వేడుకలు పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ పసుపులేటి కిషోర్ మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో ఆంగ్ల భాష చాలా ముఖ్యమని ప్రపంచంలో అత్యధికమంది వాడుతున్న భాష అని ఆంగ్ల భాష వ్యక్తీకరణ నైపుణ్యాలు పెంపొందించుకోవడం ద్వారా ప్రపంచంలో ఎక్కడైనా సరైన ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవచ్చని అదేవిధంగా ఆంగ్లభాషలో పట్టు సాధిస్తే ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తమ పాఠశాలలో చదివే విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఉద్దేశంతో మ్యాక్ స్పీడ్ చెన్నై వారి ఆధ్వర్యంలో హలో ఇంగ్లీష్ అనే ప్రోగ్రామ్ నిర్వహించి స్పోకెన్ ఇంగ్లీష్ కొరకు ప్రత్యేక తరగతులు నిర్వహించి పోటీలు నిర్వహించడం ద్వారా వారిలోని ప్రతిభాపాటవాలు వెలికితీసి బహుమతి ప్రదానోత్సవం చేయడం జరిగిందని తెలియజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఆంగ్ల నాటకాలు మరియు వక్తృత్వ పోటీల ద్వారా తమ ఆంగ్లభాషా నైపుణ్య ప్రదర్శన చేశారు అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమం పట్ల తల్లిదండ్రులు తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమం లో విద్యార్థులు,మ్యాక్ స్పీడ్ ప్రతినిధి సూర్య,జగదీశ్ పాల్గొన్నారు.

# బాలికలు చట్టాల పట్ల అవగాహన కలిగి వుండాలి!



రామచంద్రాపురం, మార్చి 29( శ్రీచక్ర)బాలికలు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వి. నాగేశ్వరరావు నాయక్ తెలిపారు. స్థానిక వి ఎస్. ఎం. కళాశాల.లో శనివారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మహిళలు లైంగిక వేధింపులు అన్న అంశంపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో బాలికలు అప్రమత్తంగా ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. లైంగిక వేధింపులు బాలికలపై అధికమవుతున్న తరుణంలో ఫోక్సో చట్టం వారికి రక్షణ కవచంగా ఉపయోగ పడుతుందన్నారు డి.ఎస్.పి. డి.రఘువీర్, సి.ఐ. శంకర్ నారాయణులు మాట్లాడుతూ బాలికలు వివిధ ఆకర్షనలకు లోనై పలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎ.జి.పి. ఎల్. కమల కుమారి, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్ష కార్యదర్శులు పలివెల సత్యనారాయణ సాయిప్రసాద్ వాడ్రేవు, ఎం.ఎల్.ఎస్.సి సభ్యులు బొడ్డపాటి సురేష్ లు పోక్సో చట్టం పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆలీ అన్సారి వైస్ ప్రిన్సిపల్ వి. రవీంద్ర , అధ్యాపకురాలు విజయ లక్ష్మి, ఈశ్వర రావు, న్యాయవాదులు గుబ్బల శ్రీను, బండి శ్రీను, పిల్లా పృధ్వి తదితరులు పాల్గొన్నారు.

# కోట ప్రజలకు జలీల్ అహ్మద్ ఒక వరం

## గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ కోటలో గ్రీన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ





కోట మార్చి 29 (శ్రీ చక్ర) : రంజాన్ పండుగ సందర్భంగా కోట,వాకాడు,చిట్టమూరు మండలాలకు చెందిన పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా అందించడం అభినందనీయమని,అదేవిధంగా కోట ప్రజలకు జలీల్ అహ్మద్ ఒక వరం అని గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ అన్నారు.ఈ సందర్భంగా కోట పట్టణంలోని 'ఎస్కేబీ గ్రూప్స్' ప్రాంగణంలో శనివారం గ్రీన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో షేక్.జలీల్ అహ్మద్ నేతృత్వంలో పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా(పండుగ సామాగ్రి)ను ఎమ్మెల్యే సునీల్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్,అతిథులను గ్రీన్ ఫౌండేషన్ ఛైర్మన్ జలీల్ అహ్మద్, ఫౌండేషన్ సభ్యులు ముస్లిం సంప్రదాయ వేషధారణ,టోపీ ధరింపజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ పేదలకు సాయం చేసేందుకు తపన పడే జలీల్ అహ్మద్ లాంటి వ్యక్తినితాను చూడలేదని,కరోనా విపత్కర సమయంలో కోట,గూడూరు ఆసుపత్రులకు ఆక్సిజన్ సిలిండర్లు వితరణ చేసి మానవత్వాన్ని చూపారని అలాంటి వ్యక్తికి ఎల్లవేళలా అండగా ఉండాలని పిలుపునిచ్చారు.జలీల్ లాంటి వ్యక్తి కోట గ్రామానికి ఓ వరం అని చెప్పారు. జలీల్ మిత్రబృందం,గ్రీన్ ఫౌండేషన్ సభ్యుల సేవలను ఎమ్మెల్యే ప్రశంసించారు.కొన్ని సంవత్సరాల నుండి రంజాన్ పండుగ సందర్భాల్లో నిర్విరామంగా జలీల్ అహ్మద్ పేద ముస్లింలకు తోఫాను పంపిణీ చేస్తున్నారని అన్నారు.తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పేద ముస్లింలెవరూ పండుగ పూట పస్తులు ఉండకూడదు అనే గొప్ప సంకల్పంతో చంద్రన్న రంజాన్ తోఫా పేరిట ఓ పథకాన్ని అమలు చేసారని అన్నారు. కోట, వాకాడు, చిట్టమూరు మండలాల ప్రజలు ఎంతో అదృష్టం చేసుకొన్నారని, ఇక్కడి పేద ముస్లింలకు జలీల్ సారథ్యంలోని గ్రీన్ ఫౌండేషన్ పండుగ వేళ అండగా ఉందని, రంజాన్ తోఫా స్వీకరించి నిండు మనసుతో జలీల్ అహ్మద్ ను ఆశీర్వదించాలని కోరారు. హాజరైన ముస్లిం సోదర సోదరీమణులందరికీ ఎమ్మెల్యే ఈసందర్భంగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.గ్రీన్ ఫౌండేషన్ ఛైర్మన్ షేక్ జలీల్ అహ్మద్ మాట్లాడుతూ ముందుగా రంజాన్ పండుగ ప్రాశస్త్యాన్ని వివరించారు.ఏళ్లుగా అమెరికాలోని 'ఎస్కో సంస్థ' సౌజన్యంతో పార్టీలకు అతీతంగా ముస్లింల ప్రధాన విధులలో ఒకటైన జకాత్ లో భాగంగా సుమారు 12 రకాల వస్తువులు 600 రూపాయల విలువ చేసే పండుగ సామాగ్రి కిట్ ను 550 మందికి అందజేస్తున్నామని చెప్పారు. గ్రీన్ ఫౌండేషన్ ఉన్నంత కాలం ఏ పేద ముస్లిం కుటుంబం పండుగ పూట పస్తులు ఉండవని భరోసా ఇచ్చారు. అల్లాహ్ దయతో ముున్ముందూ ఈ సేవా కార్యక్రమాన్ని ఇలాగే నిర్విఘ్నంగా కొనసాగిస్తామని ప్రకటించారు. తాను చేస్తోన్న సేవా కార్యక్రమాలకు తోటి గ్రీన్ ఫౌండేషన్ సభ్యులు,స్నేహితుల సహకారంతో మరువలేనిది అని అన్నారు.అనంతరం ముస్లిం కుటుంబాలకు అతిథుల చేతుల మీదుగా రంజాన్ పండుగ సామాగ్రిని పంపిణీ చేసారు.పెద్ద ఎత్తున మహిళలు, వృద్ధులు రావడంతో ఫౌండేషన్ ప్రతినిధులు అన్ని రకాల ఏర్పాట్లు చేసారు.దీంతో కార్యక్రమం ఆసాంతం క్రమశిక్షణతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సాఫీగా సాగింది.తోఫా అందుకున్న ముస్లిం మహిళలు గ్రీన్ ఫౌండేషన్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు పలగాటి భాస్కర్ రెడ్డి,నెల్లూరు మోహన్ రెడ్డి,తిరుపతి జిల్లా బీసీ సెల్ కార్యదర్శి తీగల సురేష్ బాబు,కోట బిట్ ఎంపీటీసీలు షేక్. షంషుద్దీన్,దారా సురేష్,వెంకన్నపాళెం సర్పంచ్ కోకొర్ల మధు యాదవ్,వాకా. విజయ భాస్కర్ రెడ్డి,షేక్ నౌషాద్,కోట పంచాయతీ వార్డు మెంబరు షేక్ బాబు, షేక్ నాయబ్ రసూల్,షేక్ అక్బర్ బాష, విజయశేఖర్ రెడ్డి,వాకాడు సీఐ హుస్సేన్ భాష,ఎస్సై పవన్ కుమార్,ముస్లిం యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ బోస్ నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన





కె.గంగవరం, మార్చి 29(శ్రీచక్ర) కె.గంగవరం మండలం పామర్రు, అముజూరు గ్రామల్లో ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి ఆయన చేతుల మీదుగా శంకుస్థాపన చేసారు .కె. గంగవరం మండలం పామర్రు గ్రామంలో ఎస్సీ పేట అంబేద్కర్ కాలనీ లో, అదేవిదంగి అముజూరు గ్రామంలో ఎస్సీ, రజక పేటలలో సీసీ రోడ్డు నిర్మాణానికి రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, ఆయన తనయుడు డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా యువజన విభాగ అధ్యక్షులు, రామచంద్రపురం నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఇన్చార్జ్ పిల్లి సూర్య ప్రకాష్ ఈ కార్యక్రమానికి హాజరై శంకుస్థాపనలు చేసారు.తొలుత పామర్రు గ్రామం అంబేద్కర్ కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం పామర్రు అముజూరు గ్రామాలలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో గంగవరం మండల కన్వీనర్ పెట్ట శ్రీను , మండల ఎంపీపీ పంపన నాగమణి సుబ్బారావు ,పామర్రు ఎంపీటీసీ సాధే కపిల్ ,అముజూరు సర్పంచ్ నానవరపు కల్యాణి శ్రీనివాస్ , పాణింగపల్లి సర్పంచ్ చీకట్ల సునిత గోపాలం,ఎంపీటీసీ నీతిపూడి మధుబాల వెంకటరావు , చిట్టూరి చిన్ని ,వల్లభరెడ్డి చిన్ని , పెంకే రవిచంద్ర,మెడిశెట్టి శ్రీనివాస్,తాడి నాగరాజు ,గేద్దడ సతీష్ బాబు,గుత్తుల పోతురాజు, మెడిశెట్టి గోవిందరాజు, పట్టా రాజేష్, పట్టా గన్నియ్య,కడలి కృష్ణ, ఎస్సీ,బీసీ సంఘాల పెద్దలు,నాయకులు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ పై శిక్షణ.



కాజులూరు, మార్చి 29(శ్రీచక్ర) మండల ప్రజాపరిషత్ నందు ఆంధ్ర ప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయంలో భాగంగా ప్రకృతి వ్యవసాయం ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ పై మండల స్థాయి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాస్టర్ ట్రైనర్ ధనలక్ష్మి విచ్చేసి ప్రకృతి వ్యవసాయంపై వ్యవసాయ సహాయకులకు, డ్వాక్రా సంఘాలకు సంయుక్తంగా శిక్షణ ఇచ్చారు.ఈసందర్భంగా మండల వ్యవసాయ అధికారి వి.అశోక్ మాట్లాడుతూ రైతులందరూ ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంచుకుని ఆరోగ్యవంతమైన పంటలను పండించే విధంగా వ్యవసాయ సహాయకులు తగు సూచనలు చేయాలి అని సూచించారు. ఈ కార్యక్రమం లో ఎపిఎం సురేష్ , ఐసిఆర్పి సత్యవతి, వ్యవసాయ సహాయకులు,డ్వాక్రా సంఘాల విఒఎలు లు,ఎపిసిఎన్ ఎఫ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్స్ యూనియన్ సభ్యుడైన నవీన్ లొట్ల కు సన్మానం చేసిన ఫోటో గ్రాఫర్స్



జీలుగుమిల్లి మార్చి 29 శ్రీ చక్ర.. జీలుగుమిల్లి మండలం ఫోటోడ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశము కామయ్యపాలెం లో జరిగింది, జంగారెడ్డిగూడెం ఫోటోగ్రాఫర్స్ యూనియన్ సభ్యుడైన నవీన్ లొట్ల స్వీయ దర్శకత్వంలో రూపొందించిన బిఎ హ్యూమన్ అనే లఘు చిత్రానికి జాతీయ స్థాయిలో అవార్డు దక్కింది, ఈ సందర్భంగా నవీన్ లొట్ల కు మరియు ఊఖ రాజ్ కిరణ్ లకు యూనియన్ తరపున సన్మానాన్ని చేసి వారిని అభినందించటం జరిగింది 303కు పైగా చిత్రాలు పోటీలో ఉండగా జంగారెడ్డిగూడెం యూనియన్ సభ్యుడైన నవీన్ లొట్ల తీసిన బిఎ హ్యూమన్ అనే షార్ట్ ఫిలిం కు అవార్డు రావడం గర్వించదగ్గ విషయమని యూనియన్ పెద్దలు మరియు సభ్యులు కొనియాడడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీదేవి కలర్ ల్యాబ్ యజమాని చిలుకూరి సూర్య పాండురంగ గారు యూనియన్ అధ్యక్షులు ఉ. రవి గారు వైస్ ప్రెసిడెంట్ ఖీ. సత్యనారాయణసెక్రటరీ ఔ. శ్రీను గారు ట్రెజరర్ దుర్గ ప్రసాద్ గారు గౌరవాధ్యక్షులు వెంకటేశ్వరరావు గారు గౌరవ సలహాదారులు ఐ.నాగరాజు గారు జాయింట్ సెక్రెటరీ వినోద్ ఆర్గనైజర్ శ్రీను ఖఖీూడ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం ఏలూరు జిల్లా సెక్రెటరీ ప్రదీప్ కుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్ వై సూరిబాబు గారు మరియు యూనియన్ సభ్యులు బాలు, జాన్, నాగేంద్ర, సురేష్ నాయుడు, ఆర్కే, మిథున్ సాయి, ఉదయ భాస్కర్, సాయి, మహేష్, హేమల్, వి నాగరాజు అందరూ పాల్గొనడం జరిగింది...

## ఎండ వేడిమి పెరుగుతున్న నేపథ్యంలో ఆయా శాఖల పరంగా తగిన చర్యలు తీసుకోవాలి

×ప్రతి గ్రామంలో చలివేంద్రాలు, మజ్జిగ పంపిణీ కేంద్రాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టండి

×జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా




కర్నూలు, మార్చి 29 (శ్రీచక్ర): రోజు రోజుకు ఎండ వేడిమి పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ఇబ్బంది పడకుండా ఆయా శాఖల పరంగా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.శనివారం హీట్ వేవ్ కు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు చేయాల్సిన ఏర్పాట్లపై కలెక్టర్ సంబంధిత శాఖల జిల్లా అధికారులతో, ఎంపీడీవోలతో, తహసిల్దార్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోజుకి రోజు ఎండ తీవ్రత పెరుగుతోందని, ప్రస్తుతం 40,41 డిగ్రీల నమోదు అయిందన్నారు.. ఈ నేపథ్యంలో వైద్య ఆరోగ్యం, జడ్పీ సీఈవో, డిపిఓ, పిడి డ్వామా, మెప్మా పీడీ, డి ఆర్ డి ఏ పిడి, ఐసిడిఎస్ పిడి, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ ఈ తదితరులు ఎండ వేడిమి వల్ల ప్రజలకు ఇబ్బందులు పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. ప్రతి గ్రామంలో చలివేంద్రాలు, మజ్జిగ పంపిణీ కేంద్రాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా పరిషత్ సీఈఓ,డిపిఓ, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు... ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఐవి ఫ్లూయిడ్స్, మందులు పిహెచ్సి, సిహెచ్సీ లలో అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు.. అలాగే అంబులెన్స్ సర్వీస్ లను కూడా సిద్ధం గా ఉంచుకోవాలన్నారు.. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో చేయవలసినవి, చేయకూడని అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. ఉపాధి కూలీలు పనిచేసే ప్రదేశాలలో త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ డ్వామా పిడి అని ఆదేశించారు.. స్వయం సహాయక సంఘాల సభ్యులతో చలివేంద్రాలు ఏర్పాటు చేయించడం, ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు తెలియజేయడం లాంటి కార్యక్రమాలను చేయించాలని కలెక్టర్ డి ఆర్ డి ఏ పిడి, మెప్మా పిడిని ఆదేశించారు... అదే విధంగా అంగన్వాడి వర్కర్ ల ద్వారా పిల్లలు ఎండకు బయటికి వెళ్లకుండా అవగాహన కల్పించాలన్నారు... ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కరపత్రాలు ప్రచురించడం జరిగిందని, వాటి ద్వారా ప్రజలకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తహసిల్దార్ లను, ఎంపిడిఓ లను ఆదేశించారు...జిల్లాలో ఎండ వేడిమి వల్ల సమస్యలు రాకుండా చూసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. టెలికాన్ఫరెన్స్ లో జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, డ్వామా పిడి వెంకటరమణయ్య, అదనపు డిఎంహెచ్వో డాక్టర్ భాస్కర్, ఎస్ఈ ఆర్డబ్ల్యూఎస్ నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ సారథి ఎన్టీఆర్ – అభివృద్ధి ప్రదాత చంద్రబాబు!

## రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాస్.









రామచంద్రపురం, మార్చి 29( శ్రీచక్ర)తెలుగుదేశంపార్టీ ఆవిర్భావం నాడు ఒక సంచలనం మైతే..మొదటి గెలుపు ఒక చారిత్రాత్మకం మైయిందని,పార్టీకి కార్యకర్తలే మా బలం.. వారే మాకు ఆదర్శనీయం వారి త్యాగాలు ఎప్పటికీ మర్చిపోము అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం రామచంద్రపురం నియోజవర్గంలో ఆపార్టీ శ్రేణులు అట్టహాసంగా నిర్వహించారు . తొలుత తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో, ఏడో వార్డునందు, అన్న క్యాంటీన్ ఆవరణలో, చప్పిడివారి సావరం, లలితా నగర్, పలు వార్డుల్లోనూ ఘనంగా నిర్వహించారు. మంత్రి సుభాష్, ఆయన తండ్రి సత్యం, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరితో కలసి కేకు కోసి సంబరాలు జరుపుకున్నారు. ముందుగా తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి, దివంగత నేత నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అందరికీ స్వీట్లు పంపిణీ చేసిసారు. ఈ సంధర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచ నలుమూలల చాటి చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు. తెలుగు కళామతల్లి ముద్దుబిడ్డగా, తెలుగు చిత్ర సీమను ఏకచత్రాధిపత్యంగా ఏలుతూ పేదవారికి సంక్షేమ ఫలాలు దక్కాలనే ఆశయంతో తెలుగుదేశం పార్టీ పిలుస్తోంది రా.. కదలిరా అంటూ పార్టీని స్థాపించారు అన్నారు. ముఖ్యమంత్రిగా నాడు రాష్ట్రానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. తెలుగుదేశంపార్టీ స్థాపించిన 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చిన మహా నాయకుడు ఎన్.టి.ఆర్ అని గుర్తు చేశారు. పేదలకు కూడు, గూడు, గుడ్డ అనే నినాదంతో పార్టీ పుట్టుకొచ్చిందని పేర్కొన్నారు . ఫించను పధకాన్ని తీసుకువచ్చిన మొట్టమొదటి ముఖ్యమంత్రి అని, మహిళలకు ఆస్థి హక్కు, స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్ వంటి అనేక సంస్కరణలు తీసుకువచ్చారన్నారు. 'సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు' అని ఎన్టీఆర్ విశ్వసించిన సిద్ధాంతాన్ని ప్రతీ ఒక్కరూ పాటించాలన్నారు. గత వైసిపి పాలనలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఎన్నో అక్రమ కేసులు బనాయించారని, పార్టీను నామరూపాలు లేకుండా చేస్తామని కుట్రలు పన్నారన్నారని,తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు నమ్మిన ప్రజలు అహంకారంతో మితిమీరిన వైసిపి పాలనను భూస్థాపితం చేశారన్నారు. కష్టాలు ఎదుర్కొని ధైర్యంగా నిలబడిన కార్యకర్తలు అందరికీ మంత్రి సుభాష్ కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కోసం శ్రమించిన సీనియర్ నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల ఖ్యాతిని ప్రపంచానికి తెలియజేసిన నేత ఎన్టీఆర్ :డాక్టర్ చప్పిడి





రామచంద్రపురం, మార్చి 29(శ్రీచక్ర)తెలుగు ప్రజల ఖ్యాతిని ప్రపంచ నలుమూలల తెలియజేసిన మహనీయుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ డాక్టర్ నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆరోగ్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పాయకరావుపేట నియోజకవర్గం పరిశీలకులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. జిల్లా పరిషత్ సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా తెలుగుదేశం పార్టీ ఆఫీసులో సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు)ని మర్యాద పూర్వకంగా కలిసారు. అనంతరం పార్టీ ఆఫీసులో ఉచిత మధుమేహ పరీక్షలు రక్తపోటు పరీక్షలు చేసారు అలాగే పార్టీ ఆఫీసులో సేవలందిస్తున్న వీరభద్రరావు, అఖిల్ వీరికి ఈసందర్భంగా చిరు సత్కారం చేసారు ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని నినాదంతో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి అప్పుడు ఇప్పుడు ఎప్పుడూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు .మన అన్న నందమూరి తారక రామారావు సేవలు చిరస్మరణీయం మని తెలియజేశారు .కార్యక్రమంలో సతీష్ కిరణ్ కుమార్ డాక్టర్ బాబు, సిటీ అధ్యక్షులు మల్లిపూడి వీరు,శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ బాలాజీ, నాగమణి శ్యామల చిన్న తదితరులు పాల్గొన్నారు

# తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహణ





జీలగమిల్లి మార్చి 29...(. శ్రీ చక్ర ) మండలంలోని పి.రాజవరం పి .అంకంపాలెం రాచన్నగూడెం,గ్రామాల్లో 43వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పోలవరం నియోజకవర్గ కన్వీనర్ ట్రైకర్ చైర్మన్ బోరింగ్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా అన్న ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసిన వారు అర్పించితెలుగుదేశంపార్టీ జెండా ఆవిష్కరణను నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం 1982 మార్చి 29న ఏర్పడినటువంటి తెలుగుదేశం పథకాలను పేద ప్రజలకు అందించే ఉద్దేశంతో నాడు అన్న ఎన్టీఆర్ రెండు రూపాయల కిలో బియ్యాన్ని జనతా వస్త్రాలను కూడు గూడు పేద ప్రజలకు అందించడమే లక్ష్యంగా పార్టీని ముందుకు తీసుకెళ్ల మహనీయుడని ఈ సందర్భంగా కొనియాడారు నాటినుండి తెలుగుదేశంపార్టీని విధి విధానాల వల్ల పేద ప్రజలకు మంచి చేయడమే ఉద్దేశంతో నారాచంద్రబాబు నాయుడు అధ్యక్షతన పార్టీని ముందుకు తీసుకెళ్లారు అందుకు ఎనలేని కృషి చేస్తున్నారని పేద ప్రజల మనగడే పార్టీకి ముఖ్యంగా ముందుకు వెళుతున్న పార్టీ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో పి. రాజవరంగ్రామ పార్టీ ప్రెసిడెంట్ దొంగ మురళి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి పార్టీ నాయకులు ఒకరికొకరు మిఠాయిలను అందించుకున్నారు పి అంకపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ గ్రామ పార్టీ ప్రెసిడెంట్ ఎంపీటీసీ నాలి శ్రీను ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజలకు అన్న నందమూరి తారక రామారావు 1982 మార్చి 29న పార్టీని స్థాపించి పేద ప్రజల అభ్యున్నత కొరకు కేజీ రెండు రూపాయలు బియ్యాన్ని ప్రవేశపెట్టి కూడు గూడు నిర్మించేందుకు పేద ప్రజలకు కొరకు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఐటీడీల అభివృద్ధి చేసి మండల పరిషత్ కార్యాలయాలను ఏర్పాటు చేసి మహనీయుడని ఈ సందర్భంగా కొనియాడారు అనంతరం కార్యకర్తల సమక్షంలో భారీ కేకును కోసి కార్యకర్తలకు అందించడం జరిగిందిఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సుంకపల్లి సాయి కృష్ణ ,పి. అంకంపాలెం ఎంపిటిసి నాలి శ్రీను ,మాజీ ఎంపిటిసి చిర్రీ వెంకటేశ్వరరావు ,సీనియర్ నాయకులు గూడపాటీ పుల్లయ్య, ఈడుపుగంటి రత్నం మాణిక్యంబ, వెలగల అజయ్, ఉండవల్లి రామకృష్ణ, పత్తిపాటి మురళి ,తాటి శ్రీరామ్మూర్తి, సింహాద్రి భాస్కరరావు, వెలమర్తి విజయకుమార్ ,బీసీ సెల్ ప్రెసిడెంట్ తోట బాలరాజు , పి. అంకంపాలెం సర్పంచ్ బుద్ధ జగ్గారావు, ఉప సర్పంచ్ పాలగాని నాగరాజు, గంటా వెంకటేశ్వరరావు, ఈడా వెంకన్న బాబు, మామిళ్ళ వెంకటరావు ,పేరు బోయిన దుర్గారావు, అన్నవరపు దుర్గారావు, పేరా బత్తుల సుబ్బారావు,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ చేపే రవి, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ గారపాటి శ్రీను, గద్దె సుబ్రహ్మణ్యం, తాటి యాకులగూడెం సర్పంచ్ వనమా రాంబాబు, రాచన్నగూడెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ 43 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జండా ఆవిష్కరణ చేసి నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారురాచన్న గూడెంగ్రామ పార్టీ ప్రెసిడెంట్ పులుమోలు శివాజీ, మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు నిర్మించిన తెలుగుదేశం పార్టీకి నేటికీ 43 సంవత్సరాలు రావటంతో పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఘనత ఒక్క తెలుగుదేశం పార్టీకే చెందిందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పూసం ఉదయ్ కుమార్ , మండల తెలుగు యువత సెక్రటరీ పేరు బోయిన దాము యాదవ్, సీనియర్ నాయకులు సాదు లక్ష్మణరావు (దత్తుడు), బరగడ రాజు, తోట పండు, జక్కుల వెంకటేశ్వరరావు,నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ×జిల్లా ప్రజలకు ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా


కర్నూలు, మార్చి 29 (శ్రీచక్ర): జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా జిల్లా ప్రజలకు తెలుగు నూతన సంవత్సరాది ఉగాది మరియు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు నూతన సంవత్సరాది శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా కలెక్టర్ జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియచేశారు..ఈ ఉగాది ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ ఏడాది సమృద్ధిగా వానలు కురవాలని, పంటలు బాగా పండాలని, రైతులకు మేలు కలగాలని, అన్ని వర్గాల ప్రజలూ ఆనందంగా ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు...అలాగే పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షతో నిష్టగా, అల్లాను ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం గడిపిన ముస్లిం సోదర సోదరీమణులందరికీ జిల్లా కలెక్టర్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు..క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని, దీక్షలు, ఉపవాసాలు, దైవారాధన, దానధర్మాలు, చెడును త్యజించడం, సాటి మానవులకు సేవ వంటి సత్కార్యాల ద్వారా అల్లాహ్ స్మరణలో తరింప చేసిన రంజాన్ పండుగను ముస్లిం సోదర సోదరీమణులందరూ సంతోషంగా జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు..అల్లాహ్ దీవెనలతో జిల్లా ప్రజలకు సకల శుభాలు కలగాలని కలెక్టర్ పేర్కొన్నారు..




## జిల్లా ప్రజలకు ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ...

### కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

కర్నూలు, మార్చి 29 (శ్రీచక్ర): జిల్లా ప్రజలకు తెలుగు నూతన సంవత్సరాది ఉగాది మరియు రంజాన్ పండుగ శుభాకాంక్షలను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఈ ఉగాది ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. రంజాన్ పండుగను ముస్లిం సోదరీ, సోదరీమణులందరూ సంతోషంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. అల్లాహ్ దీవెనలతో జిల్లా ప్రజలకు సకల శుభాలు కలగాలని జిల్లాఎస్పీ పేర్కొన్నారు.






# వ్యూయర్‌షిప్‌లో ఐపీఎల్ రికార్డు..! తొలి మూడు మ్యాచులకు వ్యూయర్‌షిప్ ఎంతంటే..?



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్ అట్టహాసంగా మొదలైంది. ఓ వైపు జట్లు ధనాధన్ క్రికెట్‌లో అధరగొడుతుండగా.. వ్యూస్‌లో జియో హాట్‌స్టార్, స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్ వ్యూయర్‌షిప్‌లో సరికొత్త రికార్డులను సృష్టించాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా వ్యూయర్‌షిప్‌ను సాధించాయి. ఈ సీజన్ తొలి వారంలోనే జియో హాట్‌స్టార్, స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌కు 4,956 కోట్ల నిమిషాల వ్యూయర్‌షిప్ దక్కింది. ఇదే ఇప్పటి వరకు రికార్డు కావడం విశేషం. జియో హాట్‌స్టార్‌లో తొలి మూడు మ్యాచ్‌ల వ్యూయర్‌షిప్ సంఖ్య మునుపటి సీజన్ కంటే 40 శాతం ఎక్కువగా ఉండడం విశేషం. టాటా ఐపీఎల్ తొలి వారంలో మొత్తం మొత్తం 137 కోట్ల వ్యూస్ వచ్చాయి.స్టార్ స్పోర్ట్స్ విడుదల చేసిన బార్క్ (ఃంఖీఅ).. మ్యాచ్‌లను మొదటి వారాంతంలో 25.3 కోట్ల మంది వీక్షించగా.. 2,770 కోట్ల నిమిషాల వ్యూయర్‌షిప్ దక్కింది. ఇది గతేడాది కంటే 22శాతం ఎక్కువ. టీవీ, డిజిటల్‌లో కలిపి 4,956 కోట్ల నిమిషాల వాచ్‌టైమ్ నమోదైంది. జియోహాట్‌స్టార్‌లో మొదటి మూడు మ్యాచుల డిజిటల్ వ్యూయర్‌షిప్ గతేడాది కంటే.. 40శాతం ఎక్కువ. అయితే, ఐపీఎల్ 2025 తొలి మూడు మ్యాచులకు 137 కోట్ల వ్యూస్ రాగా.. ఒకేసారి గరిష్ఠంగా 3.4 కోట్ల వ్యూస్ వచ్చాయి. బార్క్ డేటా.. ప్రకారం టీవీ వ్యూయర్‌షిప్‌లోనూ కొత్త రికార్డు క్రియేట్ చేసింది. మొదటి మూడు మ్యాచుల సగటును పరిశీలిస్తే గత సీజన్ కంటే 39శాతం ఎక్కువగా. ఐపీఎల్ ఈ నెల 22న శనివారం ప్రారంభమైన విషయం తెలిసిందే.అయితే, ఈ సీజన్‌లో తొలి డబుల్ హెడర్ మ్యాచ్ ఆదివారం జరిగింది. ఈ మూడు మ్యాచుల గణాంకాలను పరిశీలిస్తే.. ఐపీఎల్ ప్రారంభ వేడుకల్లో బాలీవుడ్ స్టార్లు ప్రత్యేక ప్రదర్శనలు ఇచ్చిన విషయం తెలిసిందే. హీరోయిన్ దిశా పటానీ, సింగర్ శ్రేయ ఘోషల్, కరణ్ ఔజ్లా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఇక విరాట్ కోహ్లీ, రింకు సింగ్‌లతో కలిసి బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్ సైతం డ్యాన్ చేశారు. కోల్‌కతాలో జరిగిన తొలి మ్యాచ్‌లో, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కోల్‌కతా నైట్ రైడర్స్‌ను ఏడు వికెట్ల తేడాతో ఓడించింది. ఆదివారం జరిగిన డబుల్ హెడర్ తొలి మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌ను సన్‌రైజర్స్ హైదరాబాద్ 44 పరుగుల తేడాతో ఓడించింది. ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ ఐపీఎల్‌లో రెండో అత్యధిక స్కోర్ సాధించింది. అదే రోజు జరిగిన డబుల్ హెడర్ రెండో మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్‌ను చెన్నై సూపర్ కింగ్స్ నాలుగు వికెట్ల తేడాతో ఓడించింది.

# చెపాక్‌లో చెన్నైపై విజయం.. డ్రెస్సింగ్ రూమ్‌లో కోహ్లీ డ్యాన్స్ చూశారా..?



ఐపీఎల్-18 సీజన్‌ను గెలుపుతో ఆరంభించిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు రెండో మ్యాచ్‌లోనూ అదరగొట్టింది. శుక్రవారం చెన్నైలోని చిదంబరం స్టేడియం వేదికగా చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్‌లో బెంగళూరు జట్టు.. 50 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించిన విషయం తెలిసిందే. చెపాక్ మైదానంలో సీఎస్‌కేపై 17 ఏళ్ల తర్వాత విక్టరీ అందుకున్న ఆర్‌సీబీ సంతోషంతో ఉప్పొంగిపోయింది. ఈ విజయంతో ఆ జట్టు స్టార్ ప్లేయర్, టీమ్‌ఇండియా పరుగులు రారాజు విరాట్ కోహ్లీ ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.మ్యాచ్ అనంతరం డ్రెస్సింగ్ రూమ్‌లోకి వెళ్లిన ఆర్‌సీబీ ఆటగాళ్లంతా గెలుపును ఎంజాయ్ చేశారు. సెలబ్రేషన్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. కోహ్లీ సహా ఇతర ఆటగాళ్లంతా డ్యాన్స్ చేస్తూ సందడి చేశారు. ఇందుకు సంబంధించిన వీడియోని ఆర్‌సీబీ ఎక్స్ వేదికగా పంచుకుంది. ఈ వీడియోలో కోహ్లీ ఎంతో ఉత్సాహంగా డ్యాన్స్ చేస్తూ కనిపించారు. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతోంది.చెన్నైని చెన్నైలో ఓడించాలని 17 ఏండ్లుగా సుదీర్ఘ పోరాటం చేస్తున్న రాయల్ చాలెంజర్స్ బెంగళూరు కల ఎట్టకేలకు నెరవేరింది. ఐపీఎల్ మొదటి (2008) సీజన్ తర్వాత బెంగళూరు.. చెన్నై సూపర్ కింగ్స్‌ను చిదంబరం స్టేడియంలో తొలిసారి మట్టికరిపించింది. శుక్రవారం చెపాక్ వేదికగా (ఇష్ట్రవజూజీబీని బబిజీటతిబీఎ) చెన్నైతో జరిగిన మ్యాచ్‌లో మొదట బ్యాట్‌తో ఆ తర్వాత బంతితో సమిష్టిగా రాణించిన ఆర్‌సీబీ.. ఈ సీజన్‌లో రెండో విజయాన్ని నమోదుచేసింది. మొదట బ్యాటింగ్ చేసిన ఆర్‌సీబీ.. 20 ఓవర్లలో 196/7 పరుగుల భారీ స్కోరు చేసింది. రజత్ పాటిదార్ (32 బంతుల్లో 51, 4 ఫోర్లు, 3 సిక్సర్లు) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో చెలరేగగా ఫిల్ సాల్ట్ (16 బంతుల్లో 32, 5 ఫోర్లు, 1 సిక్స్) మెరుపులు మెరిపించాడు. భారీ ఛేదనలో చెన్నై.. బ్యాటింగ్ వైఫల్యంతో 20 ఓవర్లలో 146/8కే పరిమితమైంది. రచిన్ రవీంద్ర (41) ఒక్కడే ఫర్వాలేదనిపించాడు. రజత్‌కు 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.

# కోహ్లీ హెల్మెట్‌కి బలంగా తాకిన పతిరాణా బాల్.. విరాట్ రివెంజ్ ఎలా తీర్చుకున్నాడంటే..!

విరాట్ కోహ్లీని ఎవరైన తక్కువగా అంచనా వేస్తే రియాక్షన్ వెంటనే ఉంది. పరుగుల వీరుడిగా గుర్తింపు తెచ్చుకున్న కోహ్లీ ఇప్పుడు ఐపీఎల్‌లో ఆర్సీబీ తరపున ఆడుతున్నాడు. చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీ, చెన్నై తలపడగా.. చెన్నై సూపర్ కింగ్స్ టాస్ గెలిచి మొదట బౌలింగ్ ఎంచుకుంది. నువ్వా నేనా అంటూ ఇద్దరి మధ్య ఇంట్రెస్టింగ్ ఫైట్ నడిచింది. చెపాక్‌లో జరిగిన మ్యాచ్‌లో కోహ్లీ కోపంతో ఊగిపోయాడు. పతిరణ వేసిన బంతి నేరుగా కోహ్లీ హెల్మెట్‌కు బలంగా తగిలింది. బాడీ అటాక్‌గా పతిరణ బౌన్సర్ విసరడంతో షాట్‌కి ప్రయత్నించడంతో అది మిస్సయ్యి కోహ్లీ హెల్మెట్‌కు తగిలింది.ఆర్సీబీ ఇన్నింగ్స్ 11వ ఓవర్‌లో సీఎస్‌కే బౌలర్ మతీష పతిరానా ఏకంగా విరాట్ కోహ్లీ తలకే గురిపెట్టి బౌన్సర్లు సంధించాడు. ఆ ఓవర్‌లో ఫస్ట్ బాలే కోహ్లీ హెల్మెట్‌కు చాలా బలంగా తాకింది. దాంతో ఫిజియో వచ్చి కంకషన్ టెస్ట్ కూడా నిర్వహించారు. పతిరానా వేసిన ఆ డెడ్లీ బౌన్సర్ నేరుగా కోహ్లీ హెల్మెట్ ముందు భాగంలో చాలా బలంగా తాకిన కోహ్లీ మాత్రం గాయపడిన సింహంలా కసితో కనిపించాడే తప్ప ఫీల్డ్ వదిలి వెళ్లలేదు. కోపంతో తర్వాతి వేసిన అలాంటి బాల్‌ని ఏకంగా స్క్వేర్ లెగ్ పైనుంచి సిక్స్‌గా మలిచాడు. ఆ తర్వాత బంతిని మిడ్ వికెట్ మీదుగా బౌండరీ తరలించాడు. ఇలా ఆ ఓవర్‌లో ఫస్ట్ బాల్ హెల్మెట్‌కు తాకడంతో కోహ్లీ ఇగో హర్ట్ అయినట్లు అనిపించింది.మూడో బంతిని కూడా బౌండరీ బాదేందుకు ప్రయత్నించగా అది ఎడ్జ్ తీసుకుంది. దాంతో సింగిల్ వచ్చింది. వరుసగా మూడో బౌండరీ బాదేందుకు ప్రయత్నించగా అది మిస్సవ్వడంతో కోహ్లీ గట్టిగా అరిచేశాడు. ఆ తర్వాతి బంతిని ఎదుర్కొన్న కెప్టెన్ పటిదార్ బౌండరీగా మలిచాడు. ఈ ఓవర్‌లో ఒక సిక్స్, రెండు ఫోర్లతో కలిపి మొత్తం 16 పరుగులు వచ్చాయి. పడుకున్నోడిని లేపి మరీ తన్నించుకోవడం అంటే ఇదే అని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. మొత్తంగా 30 బంతుల్లో రెండు ఫోర్లు, ఒక సిక్స్‌తో కోహ్లీ 31 రన్స్ చేసి అవుట్ అయ్యాడు. స్టార్టింగ్‌లో కాస్త స్ట్రగుల్ అయిన కోహ్లీ.. పతిరానా చేసిన పనికి టచ్‌లోకి వచ్చి పరుగులు రాబట్టే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలోనే భారీ షాట్‌కి ప్రయత్నించి ఔటయ్యాడు.



# ఐపిఎల్ షెడ్యూల్‌లో మార్పు.. కారణం ఇదే..



న్యూఢిల్లీ: ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్ ఉత్కంఠభరితంగా సాగుతోంది. ఈసారి ట్రోఫీని ముద్దాడేందుకు అన్ని జట్లు సాయశక్తులా కృషి చేస్తున్నాయి. అయితే ఈసారి ఐపిఎల్ షెడ్యూల్‌లో స్వల్ప మార్పులు చోటు చేసుకున్నాయి.. అందుకు శ్రీరామనవిమి ఉత్సవాలే కారణం. ఏప్రిల్ 6వ తేదీన ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్‌కతా నైట్‌రైడర్స్, లక్నో సూపర్‌జయింట్స్ మధ్య మ్యాచ్ జరుగనుంది. అయితే అదే రోజు శ్రీరామనమ పండగ కూడా ఉంది. కోల్‌కతాలో ఈ పండుగ ఘనంగా జరుగుతుంది. దీంతో పోలీసులు భద్రత ఏర్పాట్లు చేయడం కష్టమవుతుందని బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ బిసిసిఐని కోరింది. దీంతో బిసిసఐ కెకెఆర్ వర్సెస్ ఎల్ఎస్‌జి మ్యాచ్‌ను 8వ తేదీకి వాయిదా వేసింది. ఆదే రోజు హైదరాబాద్‌లో జరిగే సన్‌రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ టైటాన్స్ మ్యాచ్ యథాతథంగా జరుగుతుంది

# క్రికెట్ బెట్టింగ్ యువకుడి ప్రాణాలు కాపాడిన సెల్ ఫోన్ లైటింగ్




హైదరాబాద్: ఓ సాఫ్ట్ వేర్ ఉద్యోగి క్రికెట్ బెట్టింగ్ లో సర్వం కోల్పోయాడు. స్నేహితులు వద్ద అప్పు చేసి మరి క్రికెట్ బెట్టింగ్ లో పాల్గొన్నాడు. అప్పులు చెల్లించలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకపోయాడు. తన సోదరికి ఫోన్ చేసి ఆత్మహత్య చేసుకుంటున్నానని తెలిపారు. పట్టాలపై సెల్ ఫోన్ వెలుగు కనిపించడంతో అతడిని రైల్వే పోలీసులు కాపాడారు. ఈ సంఘటన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో జరిగింది.రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం?.. ఓ సాఫ్ట్ వేర్ ఉద్యోగి ఎస్ఆర్ నగర్ లో ఉంటూ ఉద్యోగం చేస్తున్నాడు. నెల రోజుల క్రితం ఉద్యోగం మానేసి క్రికెట్ బెట్టింగ్ కు అలవాటు పడ్డాడు. అప్పులు చేసి క్రికెట్ బెట్టింగ్ లో మూడు లక్షలు కోల్పోయాడు.అప్పులు ఇచ్చిన వారు డబ్బులు అడుగుతుండడంతో ముఖం చాటేశాడు. జీవితంపై విరక్తి చెంది సదరు యువకుడు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయం తీసుకున్నాడు. గురువారం రాత్రి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో వెళ్లి రైలు పట్టాలు పడుకొని తన సోదరికి ఫోన్ చేశాడు. క్రికెట్ బెట్టింగ్ లో మూడు లక్షల రూపాయలు పోయాయని, తాను ఆత్మహత్య చేసుకుంటున్నానని చెప్పాడు. సోదరి డబ్బు చెల్లిస్తానని చెప్పింది. అప్పుడే రైల్వే పోలీసులు అక్కడి నుంచి వెళ్తుండగా సెల్ ఫోన్ లైటింగ్ కనిపించడంతో దగ్గరకు వెళ్లాడు. పట్టాలపై పడుకొని మాట్లాడుతున్న యువకుడిని గమనించి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని స్టేషన్ కు తరలించారు. కుటుంబ సభ్యులతో పాటు యువకుడికి కౌన్సిలింగ్ ఇచ్చి ఇంటికి పంపించారు.

# అది సీఎస్‌కే చేసిన ఘోర తప్పిదం!

ఐపీఎల్ 2025 సీజన్‌లో ప్రతీ జట్టు విధ్వంసకర బ్యాటింగ్‌తో 200 ప్లస్ రన్స్ చేస్తుంటే.. చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్‌కే) మాత్రం టీ20ల్లో టెస్ట్ ఇన్నింగ్స్ ఆడుతోంది. సీఎస్‌కే బౌలింగ్ అద్భుతంగా ఉన్నప్పటికీ.. ఆ జట్టు బ్యాటింగ్ విభాగం దారుణంగా విఫలమవుతోంది. ముంబై ఇండియన్స్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో రచిన్ రవీంద్ర, రుతురాజ్ గైక్వాడ్ మెరుగ్గా ఆడటంతో సీఎస్‌కే గట్టెక్కింది. కానీ ఆర్‌సీబీ మ్యాచ్‌లో సీఎస్‌కే బ్యాటింగ్ విభాగం మొత్తం చేతులెత్తేసింది. దాంతో 50 పరుగుల తేడాతో ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. ముఖ్యంగా మిడిలార్డర్ వైఫల్యం సీఎస్‌కే కొంపముంచుతోంది.సామ్ కరణ్, దీపక్ హుడాలు జట్టుకు భారంగా మారారు. కానీ సీఎస్‌కే మేనేజ్‌మెంట్ వారిని తప్పించలేదు. ఎందుకంటే ఆటగాళ్లు విఫలమైనా వరుసగా అవకాశాలు ఇవ్వడం ఆ జట్టు నైజం. కనీసం 10 మ్యాచ్‌లు అయినా ఆడిస్తారు. అప్పటికీ రాణించకపోతే.. తీవ్ర విమర్శలు వస్తే తప్పా తుది జట్టులో మార్పులు చేయరు. గతంలో కేదార్ జాదవ్ కూడా ఇలానే విఫలమై జట్టుకు భారంగా మారాడు. ఇప్పుడు దీపక్ హుడా, సామ్ కరణ్, రాహుల్ త్రిపాఠిలు దారుణంగా విఫలమవుతున్నారు. ఫీల్డింగ్‌లో కూడా తడబడుతున్నారు.అయితే సీఎస్‌కే మేనేజ్‌మెంట్ తమ నిబంధనలను మార్చి.. పేలవ ప్రదర్శన కనబరుస్తున్న ఆటగాళ్లపై వేటు వేయాలని ఫ్యాన్స్ డిమాండ్ చేస్తున్నారు. లేకుంటే సీఎస్‌కే టైటిల్ గెలవడం దేవుడెరుగు.. కనీసం ప్లే ఆఫ్స్ కూడా చేరదని హెచ్చరిస్తున్నారు. ఆర్‌సీబీతో మ్యాచ్‌లో జట్టు ఓటమికి కారణమైన సామ్ కరణ్‌ను తప్పించి డెవాన్ కాన్వేను తీసుకోవాలని సూచిస్తున్నారు. సామ్ కరణ్ వేసిన ఆఖరి ఓవర్‌లో టీమ్ డేవిడ్ వరుసగా మూడు సిక్స్‌లు బాది మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. ఈ ఓవర్ కట్టడిగా వేసుంటే ఫలితం మరోలా ఉండేది.అనంతరం బ్యాటింగ్‌లోనూ సామ్ కరణ్ విఫలమయ్యాడు. అతని స్థానంలో డెవాన్ కాన్వేను తీసుకుంటే..రుతురాజ్‌తో కలిసి ఓపెనింగ్ చేస్తాడని సూచిస్తున్నారు. దీపక్ హుడా స్థానంలో షేక్ రషీద్ లేదా విజయ్ శంకర్‌ను ఆడించాలని, ధోనీ అప్‌ది ఆర్డర్ బ్యాటింగ్ రావాలని కోరుతున్నారు.



# రోజూ ఇదో చెంచా తింటే .. చిరుత పులిలా చెలరేగిపోతారు!



అవిసె గింజలు, చిన్నవిగా కనిపించే ఈ గింజలు, ఆరోగ్యానికి చేసే మేలు మాత్రం చాలా గొప్పది. వీటిలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు, ఫైబర్, లిగ్నాన్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. అందుకే వీటిని సూపర్ ఫుడ్ అని కూడా అంటారు. అనేక రోగాలను తగ్గించే గుణాలు ఈ గింజల్లో ఉన్నాయి. రోజూ ఒక చెంచా అవిసె గింజల పొడిని తీసుకోవడం వలన మన శరీరానికి ఎన్నో విధాలుగా మేలు జరుగుతుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: అవిసె గింజలలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి మన గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతాయి. దీనివల్ల రక్తనాళాలు ఆరోగ్యంగా ఉంటాయి, రక్తపోటు నియంత్రణలో ఉంటుంది, గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది.! జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: అవిసె గింజలలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరచడంలో చాలా ముఖ్యమైనది. ఇది మలబద్ధకాన్ని నివారిస్తుంది, పేగు కదలికలను సులభతరం చేస్తుంది, జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. అంతేకాకుండా, ఫైబర్ కడుపు నిండిన భావనను కలిగిస్తుంది, దీని వలన అతిగా తినడం తగ్గుతుంది, బరువు నియంత్రణలో కూడా సహాయపడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది: ఈ గింజలలోని ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఫైబర్ ఆహారం నుండి చక్కెరను నెమ్మదిగా రక్తప్రవాహంలోకి విడుదల చేస్తుంది, దీని వలన రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగకుండా ఉంటాయి. ఇది మధుమేహం ఉన్నవారికి లేదా మధుమేహం వచ్చే ప్రమాదం ఉన్నవారికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది: అవిసె గింజలలో ఫైబర్ , ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఈ రెండూ బరువు తగ్గడానికి సహాయపడతాయి. ఫైబర్ కడుపు నిండిన భావనను కలిగిస్తుంది, దీని వలన తక్కువ ఆహారం తీసుకుంటాము. ఆరోగ్యకరమైన కొవ్వులు జీవక్రియను పెంచుతాయి . కొవ్వును కరిగించడంలో సహాయపడతాయి. అవిసె గింజలలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మం , జుట్టు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు చర్మాన్ని తేమగా ఉంచుతాయి, పొడిబారకుండా చేస్తాయి . చర్మం మృదువుగా మరియు కాంతివంతంగా ఉండటానికి సహాయపడతాయి. యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి, వృద్ధాప్య ఛాయలను తగ్గిస్తాయి . చర్మ వ్యాధులను నివారిస్తాయి. అలాగే, అవిసె గింజలు జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి, జుట్టును బలంగా , ఆరోగ్యంగా ఉంచుతాయి. కీళ్ల నొప్పులు, ఆర్థరైటిస్ సమస్యలను తగ్గిస్తుంది. అవిసె గింజలలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు , లిగ్నాన్స్ ఉంటాయి. ఈ రెండింటికి శోథ నిరోధక లక్షణాలు ఉన్నాయి. ఇవి శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడతాయి. దీర్ఘకాలిక మంట అనేక ఆరోగ్య సమస్యలకు కారణమవుతుంది, అవిసె గింజలు దీన్ని నివారించడంలో సహాయపడతాయి. కీళ్ల నొప్పులు, ఆర్థరైటిస్ వంటి సమస్యలు ఉన్నవారికి అవిసె గింజలు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: అవిసె గింజలలో యాంటీఆక్సిడెంట్లు , పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. బలమైన రోగనిరోధక వ్యవస్థ వ్యాధులు , ఇన్ఫెక్షన్ల నుండి మనల్ని రక్షిస్తుంది. హార్మోన్ల సమతుల్యతను మెరుగుపరుస్తుంది: అవిసె గింజలలో లిగ్నాన్స్ ఉంటాయి. ఇవి ఫైటోఈస్ట్రోజెన్‌లు, ఇవి శరీరంలో ఈస్ట్రోజెన్ హార్మోన్ లాగా పనిచేస్తాయి. లిగ్నాన్స్ మహిళల్లో హార్మోన్ల సమతుల్యతను మెరుగుపరచడంలో సహాయపడతాయి, ముఖ్యంగా రుతుక్రమం ఆగిన తర్వాత వచ్చే సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. క్యాన్సర్ నివారణకు సహాయపడుతుంది: అవిసె గింజలలో లిగ్నాన్స్ , యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఈ రెండింటికి క్యాన్సర్ నివారణ లక్షణాలు ఉన్నాయి. కొన్ని అధ్యయనాల ప్రకారం, అవిసె గింజలు రొమ్ము క్యాన్సర్, ప్రోస్టేట్ క్యాన్సర్, పెద్దప్రేగు క్యాన్సర్ వంటి కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. అయితే, ఈ విషయంలో మరింత పరిశోధన అవసరం. ఎలా తీసుకోవాలి: అవిసె గింజల పొడిని రోజుకు ఒక చెంచా తీసుకోవడం చాలా సులభం. మీరు దీన్ని వివిధ రకాలుగా తీసుకోవచ్చు. దీనిని స్మూతీలలో కలుపుకోవచ్చు. పెరుగు లేదా ఓట్‌మీల్‌లో కలిపి తీసుకోవచ్చు. సలాడ్‌లు లేదా కూరగాయలపై చల్లుకోవచ్చు. బేకింగ్ వంటకాల్లో ఉపయోగించవచ్చు. నేరుగా నీటితో కలిపి తీసుకోవచ్చు. అయితే అవిసె గింజలను ఎప్పుడూ వేయించకుండా లేదా వేడి చేయకుండా తీసుకోవాలి. వేడి చేస్తే వాటిలోని పోషకాలు తగ్గిపోతాయి. ఈ పొడిని నిల్వ చేయడానికి గాలి చొరబడని కంటైనర్‌లో రిఫ్రిజిరేటర్‌లో ఉంచాలి. అవిసె గింజల పొడిని తీసుకునేటప్పుడు తగినంత నీరు త్రాగాలి, ఎందుకంటే అవి ఫైబర్ అధికంగా కలిగి ఉంటాయి. మీరు ఏదైనా వైద్యపరమైన సమస్యలతో బాధపడుతుంటే లేదా మందులు వాడుతుంటే, అవిసె గింజల పొడిని తీసుకునే ముందు మీ వైద్యుడిని సంప్రదించడం మంచిది.

# పరగడుపున ఈ నీళ్లను తాగితే... షుగర్ తో పాటు వంద రోగాలకు స్వస్తి!

ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు. ఆరోగ్యంగా ఉండాలి అనుకునేవారు ప్రతిరోజు మనకు ఆరోగ్యాన్ని ఇచ్చే దినుసులను గురించి తెలుసుకొని వాటిని ఉపయోగించాలి. అలా మనకు ఆరోగ్యాన్ని ఇచ్చే వాటిలో మెంతులు ఒకటి. మెంతులను రాత్రి నీళ్లలో నానబెట్టి తెల్లవారుజామున తాగితే అనేక అనారోగ్య సమస్యలు దూరమవుతాయి. మెంతులు మీ డయాబెటిస్ ను కంట్రోల్ చేస్తుంది. బరువు పెరగకుండా నిరోధిస్తుంది. మీ ఆకలిని అదుపులో ఉంచుతుంది. మలబద్ధకం వంటి సమస్యలను దూరం చేస్తుంది. మెంతి గింజల నీటితో ఆరోగ్యం ప్రతిరోజు ఒకటి నుంచి రెండు టీ స్పూన్ల మెంతి గింజలను రాత్రిపూట నానబెట్టి పరగడుపున తాగితే మీ జీవక్రియ వేగవంతం కావడమే కాకుండా రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రించేలా చేస్తుంది. ప్రతిరోజు ఉదయం పరగడుపున మెంతి గింజల నీళ్లను తాగితే జీర్ణ క్రియ మెరుగుపడుతుంది. ఫైబర్ జీర్ణవ్యవస్థలోని ఆహార కదలికలను ప్రోత్సహించడంతోపాటు మలబద్ధకాన్ని నివారిస్తాయి. బరువును తగ్గించే మెంతి గింజల నీళ్ళు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడమే కాకుండా డయాబెటిస్ ను కంట్రోల్ లో ఉంచుతుంది. మెంతి గింజల నీరు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది .మెంతి గింజలలో ఉండే ఫైబర్ చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడానికి, గుండె జబ్బులను నివారించడానికి ఉపయోగపడుతుంది. మెంతి గింజల నీళ్లు మన బరువును తగ్గించడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. ఇది మనకు కడుపు నిండిన భావనను కలిగించి అధిక ఆహారం తీసుకోకుండా చేస్తుంది. మెంతి గింజల నీళ్లతో రోగ నిరోధక శక్తి మెంతి గింజల నీళ్లు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. మెంతి గింజలలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మన చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు మొటిమలు లేదా మచ్చలను తగ్గించడంలో సహాయ పడతాయి. మెంతి గింజల నీళ్లు రోగ నిరోధక శక్తిని పెంచడంతోపాటు, శరీరం ఇన్ఫెక్షన్లతో పోరాడే సామర్థ్యాన్ని పెంచుతాయి. ఇది నొప్పులను, వాపులను తగ్గిస్తుంది. ఆర్థరైటిస్ వంటి లక్షణాలను తగ్గించడానికి కూడా మెంతి గింజల నీళ్లు ఉపయోగపడతాయి. మెంతి గింజల నీళ్ళతో జుట్టుకు ఆరోగ్యం మెంతి గింజలు నీళ్లు గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి. మహిళలలో రుతు సమస్యలను తగ్గిస్తాయి. జుట్టు పెరుగుదలకు మెంతి గింజల నీళ్లు ఉపయోగపడతాయి. మెంతి గింజలు ప్రోటీన్, నికోటినిక్ ఆమ్లానికి మంచి మూలం. ఇవి జుట్టు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. మెంతి గింజల నీళ్లు తాగడం వల్ల ఇది జుట్టు పెరుగుదలకు దోహదం చేస్తుంది. జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది.








# ఈ మసాలా దినుసులతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కావు!



మన నిత్యజీవితంలో ఉపయోగించే మసాలా దినుసులు మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను చేకూరుస్తాయి అనే విషయం ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా తెలుసుకోవాలి. మసాలా దినుసులను మనం వివిధ రకాల వంటకాలలో సువాసనను, రుచిని పెంచడానికి ఉపయోగిస్తూ ఉంటాం. అయితే అటువంటి మసాలా దినుసులు మనకు కావాల్సిన ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు దాగున్నాయి .అవి మన శరీరానికి ఆరోగ్యాన్ని ఇస్తున్నాయి. వాటి గురించి ప్రస్తుతం తెలుసుకుందాం. లవంగాలు లవంగాలలో యాంటీ ఫంగల్ లక్షణాలు ఉంటాయి. లవంగాలు వంటల రుచిని పెంచడమే కాకుండా జలుబు, దగ్గు, పంటి నొప్పి వంటి సమస్యలకు ఎంతో బాగా పనిచేస్తాయి. లవంగాలను ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల మన జీర్ణక్రియ, అజీర్ణం, గ్యాస్ సమస్యలు తగ్గుతాయి. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను లవంగాలు నివారిస్తాయి. యాలుకలు వివిధ వంటకాలలో ఉపయోగించే యాలకులు మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను కలిగిస్తాయి. యాలుకలను ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల అధిక రక్తపోటు నియంత్రించబడుతుంది. డిప్రెషన్ ను తగ్గించడానికి యాలుకలు ఎంతో ఉపయోగపడతాయి. యాలకులు జీర్ణక్రియను మెరుగుపరిచి జీర్ణ సంబంధిత సమస్యలకు పరిష్కారంగా ఉంటాయి. ఒత్తిడిని, ఆందోళనను తగ్గించడంలో యాలుకలు ఎంత బాగా ఉపయోగపడతాయి. దాల్చిన చెక్క దాల్చిన చెక్క మనకు ఆరోగ్యాన్ని ఇవ్వడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. చర్మ ఆరోగ్యాన్ని, మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అధిక రక్తపోటును తగ్గిస్తుంది. డయాబెటిస్ తగ్గించడానికి కూడా ఎంతగానో దోహదం చేస్తుంది. దాల్చిన చెక్కలో మన చర్మానికి ఆరోగ్యాన్నిచ్చే గుణాలు కూడా ఉన్నాయి. మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తాయి. బిర్యానీ ఆకు బిర్యానీ ఆకు మన శరీరంలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది. ఇది యూరినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్ లను నివారిస్తుంది. చర్మ ఆరోగ్యాన్ని కూడా బిర్యానీ ఆకు మెరుగుపరుస్తుంది. డయాబెటిస్ ను ఒత్తిడిని తగ్గిస్తుంది. జీర్ణ వ్యవస్థను బలోపేతం చేస్తుంది. కడుపునొప్పి, తలనొప్పి, జలుబు వంటి వాటికి ఎంతో బాగా ఉపయోగపడుతుంది. బిర్యానీ ఆకులో మన శరీరానికి కావాల్సిన ఎన్నో పోషకాలు ఉంటాయి.

# డయాబెటిస్ రోగులు పుచ్చకాయ తింటే ప్రాణాలకే ప్రమాదమా?

పుచ్చకాయ వేసవి కాలంలో చాలా మందికి ఇష్టమైన పండు, ఇది రుచికరమైనది మాత్రమే కాకుండా ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగి ఉంటుంది. అయితే, డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయ తినడం గురించి జాగ్రత్తగా ఉండాలి, ఎందుకంటే ఇది రక్తంలో చక్కెర స్థాయిలను ప్రభావితం చేస్తుంది. డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయ తినవచ్చా లేదా అనేది తెలుసుకోవడానికి, పుచ్చకాయ యొక్క పోషక విలువలు, గ్లైసెమిక్ సూచిక మరియు గ్లైసెమిక్ లోడ్ గురించి తెలుసుకోవడం ముఖ్యం. పుచ్చకాయలో పోషక విలువలు: పుచ్చకాయలో నీరు ఎక్కువగా ఉంటుంది, దాదాపు 92% నీరు ఉంటుంది. కేలరీలు తక్కువగా ఉంటాయి. విటమిన్లు, ఖనిజాలు కూడా ఉన్నాయి. దీనిలో విటమిన్ సి, ఎ, పొటాషియం, మెగ్నీషియం, లైకోపీన్ వంటి పోషకాలు ఉన్నాయి. దీనిలోని విటమిన్ ఎ రోగనిరోధక శక్తికి, చర్మ ఆరోగ్యానికి అవసరమైన యాంటీఆక్సిడెంట్. దీనిలోని పొటాషియం రక్తపోటును నియంత్రించడానికి , గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి అవసరం. పుచ్చకాయలో ఉండే లైకోపీన్ యాంటీఆక్సిడెంట్, ఇది గుండె జబ్బులు , కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. చూస్తేనే వాంతులు ఖాయం పుచ్చకాయతో ఆరోగ్య ప్రయోజనాలు: మితంగా తిన్నప్పుడు పుచ్చకాయ డయాబెటిస్ ఉన్నవారికి కొన్ని ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటుంది. దీనిలో నీరు ఎక్కువగా ఉంటుంది, ఇది డయాబెటిస్ ఉన్నవారికి ముఖ్యమైనది, ఎందుకంటే వారు నిర్జలీకరణానికి గురయ్యే ప్రమాదం ఉంది. దీనిలోని విటమిన్ సి , లైకోపీన్ వంటి యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి, ఇవి కణాలను నష్టం నుండి రక్షించడంలో సహాయపడతాయి. పుచ్చకాయలో విటమిన్ ఎ, పొటాషియం , మెగ్నీషియం వంటి విటమిన్లు , ఖనిజాలు ఉన్నాయి, ఇవి మొత్తం ఆరోగ్యానికి అవసరం. దీనిలోని ఫైబర్ తక్కువగా ఉన్నప్పటికీ, ఇది ఇప్పటికీ కొంత ఫైబర్‌ను అందిస్తుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో మరియు జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. । గ్లైసెమిక్ సూచిక: గ్లైసెమిక్ సూచిక (ఉఎ) అనేది ఒక ఆహారం రక్తంలో చక్కెర స్థాయిలను ఎంత త్వరగా పెంచుతుందో కొలిచే సంఖ్య. అధిక ఉఎ ఆహారాలు రక్తంలో చక్కెర స్థాయిలను త్వరగా పెంచుతాయి, అయితే తక్కువ ఉఎ ఆహారాలు రక్తంలో చక్కెర స్థాయిలను నెమ్మదిగా పెంచుతాయి. గ్లైసెమిక్ లోడ్ అనేది ఆహారంలోని పరిమాణం మరియు ఉఎ రెండింటినీ పరిగణలోకి తీసుకునే సంఖ్య. ఉఒ అనేది రక్తంలో చక్కెర స్థాయిలపై ఒక ఆహారం యొక్క మొత్తం ప్రభావాన్ని మరింత ఖచ్చితంగా అంచనా వేస్తుంది. డయాబెటిస్ రోగులు పుచ్చకాయ తింటే: డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయ తినవచ్చా లేదా అనేది వారి వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితి , రక్తంలో చక్కెర స్థాయిలపై ఆధారపడి ఉంటుంది. సాధారణంగా, డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయను మితంగా తినవచ్చు. పుచ్చకాయలో చక్కెర ఎక్కువగా ఉన్నప్పటికీ, దానిలో ఫైబర్ , నీరు కూడా ఉన్నాయి, ఇవి చక్కెర శోషణను నెమ్మదిస్తాయి . రక్తంలో చక్కెర స్థాయిలు త్వరగా పెరగకుండా నిరోధిస్తాయి. ఇతర ఆహారాలతో కలిపితింటే?: అయితే, డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయను తినేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. పుచ్చకాయను చిన్న భాగాలలో తినడం ముఖ్యం. ఒక కప్పు పుచ్చకాయలో దాదాపు 15 గ్రాముల కార్బోహైడ్రేట్లు ఉంటాయి. పుచ్చకాయను ప్రోటీన్ , ఆరోగ్యకరమైన కొవ్వులు కలిగిన ఇతర ఆహారాలతో కలిపి తినడం రక్తంలో చక్కెర స్థాయిలు త్వరగా పెరగకుండా నిరోధించడంలో సహాయపడుతుంది. మీరు పుచ్చకాయను గింజలు, విత్తనాలు లేదా పెరుగుతో తినవచ్చు. రక్తంలో చక్కెర స్థాయిలను పర్యవేక్షించడం: పుచ్చకాయ తిన్న తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలను పర్యవేక్షించడం ముఖ్యం, అది మీ రక్తంలో చక్కెర స్థాయిలను ఎలా ప్రభావితం చేస్తుందో తెలుసుకోవడానికి. డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయ తినడం గురించి సందేహాలు ఉంటే, వైద్యుడు లేదా డైటీషియన్‌ను సంప్రదించడం మంచిది. వారు మీ వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా సరైన సలహా ఇవ్వగలరు. డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయను మితంగా తినవచ్చు. పుచ్చకాయలో చక్కెర ఎక్కువగా ఉన్నప్పటికీ, దానిలో ఫైబర్ మరియు నీరు కూడా ఉన్నాయి, ఇవి చక్కెర శోషణను నెమ్మదిస్తాయి . రక్తంలో చక్కెర స్థాయిలు త్వరగా పెరగకుండా నిరోధిస్తాయి. అయితే, డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయను తినేటప్పుడు భాగం నియంత్రణను పాటించాలి. రక్తంలో చక్కెర స్థాయిలను పర్యవేక్షించాలి.




శ్రీచక్ర






# కలర్ఫుల్ గ్లామర్ తో అనసూయ హీటెక్కించే లుక్స్



టెలివిజన్ యాంకర్ గా కెరీర్ స్టార్ట్ చేసి, 'రంగస్థలం'లో రంగమ్మత్తగా తెలుగు ప్రేక్షకుల మనసు దోచిన అనసూయ భరద్వాజ ఇప్పుడు వెబ్ సిరీస్‌ల నుంచి పెద్ద సినిమాల వరకూ తనదైన ముద్ర వేసుకుంటోంది. బుల్లితెరపై ఎప్పటికప్పుడు ట్రెండింగ్ లుక్స్‌తో ఆకట్టుకుంటూ, సోషల్ మీడియాలో ఓ ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్‌ను కాపాడుకుంటోంది. తాజాగా స్టార్ మా ఛానెల్‌లో ప్రారంభమైన 'కిరాక్ బాయ్స్ ఖిలాడీ గాళ్స్ 2' షోలో ఆమె స్టైలిష్ హోస్టింగ్ అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ ప్రోమోకి సంబంధించిన ఫోటోషూట్‌లో అనసూయ వేసిన డ్రెస్సింగ్ స్టైల్ ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్ అవుతోంది. పింక్ వెల్వెట్ టాప్‌తో కలర్‌ఫుల్ సీక్విన్స్ స్కర్ట్ వేసుకుని కెమెరాకు ఇచ్చిన పోజులు ఒక ఫ్యాషన్ మ్యాగజైన్ కవర్‌కి తగ్గట్టే కనిపిస్తున్నాయి. టైగర్ స్ట్రైప్స్‌లా ఉండే కాంబినేషన్ కలర్స్ ఆమె లుక్‌కి మరింత స్టైలిష్ టచ్ ఇచ్చాయి. స్కర్ట్‌లోని లెగ్స్ అందాలను మరింత గ్లామరస్‌గా మార్చింది. పింక్ షేడ్స్‌తో చేసిన మెటాలిక్ ఐలైనర్, గ్లాసీ లిప్‌స్టిక్‌తో అనసూయ ఫేస్ ఎక్స్‌ప్రెషన్స్ మరింత ఎఫెక్టివ్‌గా కనిపించాయి. చూశారా? వివిధ కోణాల్లో తీసిన ఫోటోలు ఆమె స్టైలింగ్ టాలెంట్‌కు నిదర్శనంగా నిలుస్తున్నాయి. పింక్, ఎల్లో, బ్లూ, బ్లాక్ కలర్స్ మిక్స్ చేసిన డిజైనర్ అవుట్‌ఫిట్ హాలీవుడ్ స్టైల్‌లో ఉండగా, వాటికి మ్యాచింగ్‌గా ఎల్లో హీల్స్ వేసుకుంది. వెన్నెలలో మెరిసేలా డిజైన్ చేసిన ఈ డ్రెస్‌తో అనసూయ ఫోటోషూట్ ఎక్కడ చూసినా క్లిక్ అవుతుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన వెంటనే నెటిజన్ల నుంచి కామెంట్ల వర్షం కురుస్తోంది. కేవలం డ్రెస్‌తోనే కాదు, అనసూయ సెల్ఫ్ కాన్ఫిడెన్స్, కెమెరా ముందున్న హావభావాలు ఆమె ఫోటోషూట్‌కు ప్రాణం పోసాయి. ఎక్కడ చూసినా స్క్రీన్ మీద డిఫరెంట్‌గా కనిపించాలనే ఆలోచనతోనే ఇలా ట్రై చేస్తున్నానని అనసూయ చెబుతోంది. 'కిరాక్ బాయ్స్ ఖిలాడీ గాళ్స్ 2' లాంటి యూత్ షోలలో ఇలా స్టైలిష్ లుక్స్‌లో రావడం వల్లే ఆడియెన్స్ కనెక్ట్ అవుతున్నారని భావిస్తున్నారు.




# శర్వా ముంబై పర్యటన వెనుక కారణమిదే

: టాలీవుడ్ లో సినిమా సినిమాకీ ఏదొక కొత్తదనాన్ని ట్రై చేస్తూ ఆడియన్స్ ను మెప్పించాలని చూసే హీరోల్లో శర్వానంద్ కూడా ఒకరు. తన నటనతో ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటూ పక్కింటి అబ్బాయి ముద్ర వేసుకున్న శర్వానంద్ చేతిలో పలు ప్రాజెక్టులున్నాయి. ప్రస్తుతం అభిలాష్ రెడ్డి దర్శకత్వంలో మాళవిక నాయర్ హీరోయిన్ గా స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ లో ఓ సినిమా చేస్తున్నాడు శర్వానంద్.రామ్ అబ్బరాజు దర్శకత్వంలో నారీ నారీ నడుమ మురారి అనే సినిమాను కూడా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ రెండు సినిమాలు కాకుండా శర్వానంద్ సంపత్ నంది దర్శకత్వంలో ఓ సినిమా చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం అందరికీ తెలుసు.  సంపత్ నందితో కలిసి శర్వానంద్ తన 38వ సినిమాను చేయబోతున్నాడు. ఈ మూవీ కోసం శర్వా సాలిడ్ మేకోవర్ చేయబోతున్నట్టు తెలుస్తోంది. సంపత్ నంది తన సినిమాలోని హీరోలను ఎప్పుడూ చాలా కొత్తగా ప్రెజెంట్ చేస్తాడనే విషయం తెలిసిందే. కెరీర్లో ఇంతకు ముందెన్నడూ చూపించని విధంగా ఆయా హీరోలను సంపత్ తన సినిమాల్లో చూపిస్తాడు. అన్ని సినిమాల్లో లాగానే సంపత్ ఈ సినిమాలో కూడా తన హీరోని కొత్తగా చూపించనున్నాడు. ఈ సినిమా కథ కూడా 1960 నాటి కథ కావడంతో శర్వా ను ఆ లుక్స్ లో చూపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దాని కోసమే శర్వానంద్ ప్రస్తుతం ముంబైలో ఉన్నాడని,



అతని లుక్, మేకోవర్ పై ప్రముఖ స్టైలిస్టులు వర్క్ చేస్తున్నట్టు తెలుస్తోంది. దీని కోసం హకీమ్ ఆలిమ్, రషీద్ పట్టణం లాంటి ప్రముఖుల సాయంతో ప్రస్తుతం శర్వానంద్ సంపత్ నంది మూవీ కోసం మేకోవర్ అవుతున్నాడని, త్వరలోనే వారు ఈ సినిమాకు సరిపోయే లుక్ లో శర్వానంద్ ను రెడీ చేయనున్నారని తెలుస్తోంది. శర్వా38ను కెకె రాధామోహన్ భారీ బడ్జెట్ తో రూపొందించనుండగా, ఉగాది సందర్భంగా రేపు ఈ సినిమా నుంచి ఏదొక అప్డేట్ వచ్చే ఛాన్సుంది.

# చైతూ కొత్త ఫుడ్ వెంచర్.. పిక్స్ చూశారా?




టాలీవుడ్ యంగ్ నాగచైతన్య.. సినిమాలు కాకుండా ఫుడ్ బిజినెస్ లోకి ఇప్పటికే ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. రెండేళ్ల క్రితం షోయూ పేరుతో క్లౌడ్ కిచెన్ రెస్టారెంట్ స్టార్ట్ చేయగా.. సక్సెస్ ఫుల్ గా నడుస్తోంది. ఇప్పుడు ఫుడ్ బిజినెస్ లో చైతూ ఇంకో అడుగు ముందుకేశారు. స్కుజి పేరుతో కొత్త ఫుడ్ బిజినెస్ స్టార్ట్ చేశారు. ఆ విషయాన్ని ఆయన అనౌన్స్ చేశారు. రెస్టారెంట్ కిచెన్ తోపాటు అక్కడ రెడీ అవుతున్న ఫుడ్ ఐటమ్స్ పిక్స్ ను షేర్ చేశారు. ఆ తర్వాత సుదీర్ఘ నోట్ రాసుకొచ్చారు. వరల్డ్ వైడ్ గా ఉన్న అద్భుతమైన తినుబండారాల నుండి ఆహారాన్ని, రుచులను శాంపిల్ గా పరిచయం చేయడానికి ఇన్నాళ్లకు సమయం కుదిరిందని తెలిపారు. "ఇప్పటికే ఉత్సాహంతో షోయూని స్టార్ట్ చేశాను. దాని ద్వారా మాకు లభించిన ప్రేమ, అద్భుతమైన కొత్త భాగస్వాములతో మీ ముందుకు తీసుకురావడానికి ఇప్పుడు నన్ను ప్రేరేపించిందని అనౌన్స్ చేస్తున్నారు. మేం సంప్రదాయ వంటకాలను తయారు చేస్తాం. మా మెనూతో ఉల్లాసభరితమైన మార్గాలను కనుగొంటామని హామీ ఇస్తున్నాం" అంటూ రాసుకొచ్చారు చైతూ. స్కుజి రెస్టారెంట్ ను అంతా ఆనందిస్తారని, ఆస్వాదిస్తారని ప్రతి విషయంలో తమ ప్రేమను గుర్తిస్తారని ఆశిస్తున్నట్లు నాగ చైతన్య తెలిపారు. దీంతో ఇప్పుడు ఆయన పోస్ట్ వైరల్ గా మారింది. అటు సినీ సెలబ్రిటీలు, ఫ్యాన్స్, మూవీ లవర్స్ అంతా బెస్ట్ విషెస్ చెబుతున్నారు. ఇంకా ఎత్తుకు ఎదగాలని కోరుకుంటున్నట్లు పోస్టులు పెడుతున్నారు. ఇక చైతూ సినిమాల విషయానికొస్తే.. రీసెంట్ గా తండేల్ మూవీతో వచ్చి మంచి హిట్ అందుకున్నారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన కొందరు మత్స్యకారుల జీవితంలో జరిగిన ఘటనల ఆధారంగా చేసుకుని తెరకెక్కించిన ఆ మూవీ బిగ్ రెస్పాన్స్ అందుకుంది. దీంతో చైతూ ఇప్పుడు సక్సెస్ జోష్ లో ఉన్నారు. అదే సమయంలో ఇప్పుడు రెస్టారెంట్ ను స్టార్ట్ చేశారు. అయితే తండేల్ మూవీ తర్వాత విరూపాక్ష ఫేమ్ కార్తీక్ దండుతో వర్క్ చేస్తున్నారు చైతూ. మిస్టరీ హార్రర్ థ్రిల్లర్ గా తెరకెక్కనున్న ఆ సినిమాను బీవీఎస్ ఎన్ ప్రసాద్ బ్యానర్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మించనున్నాయి. సుకుమార్ స్క్రీన్ ప్లే కూడా అందిస్తారని టాక్ వినిపిస్తోంది. మరి ఆ మూవీ ఎప్పుడు రిలీజ్ అవుతుందో వేచి చూడాలి.

# కామెడీ డైరెక్టర్ అలాంటి జానర్‌ను హ్యాండిల్ చేయగలడా

హిట్టూ ఫ్లాపులతో సంబంధం లేకుండా వరుస పెట్టి సినిమాలు చేస్తూ ఆడియన్స్ ను అలరిస్తుంటాడు మాస్ మహారాజా రవితేజ. కరోనా తర్వాత రవితేజ నుంచి ఏకంగా తొమ్మిది సినిమాలు రిలీజయ్యాయంటే రవితేజ ఎంత స్పీడ్ గా ఉన్నాడో అర్థం చేసుకోవచ్చు. గతేడాది ఈగల్, మిస్టర్ బచ్చన్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు రవితేజ.  ఆ రెండు సినిమాలు రవితేజకు చేదు అనుభవాన్నే మిగిల్చాయి. ఇంకా చెప్పాలంటే ధమాకా సినిమా తర్వాత రవితేజ కు హీరోగా మరో హిట్ లేదు. ప్రస్తుతం సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో నాగవంశీ నిర్మాణంలో రవితేజ మాస్ జాతర అనే సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. భాను భోగవరపు దర్శకత్వంలో తెరెక్కుతున్న ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ దాదాపు ఆఖరి స్థితికి చేరుకుంది.  త్వరలోనే ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు నిర్మాత నాగవంశీ ప్లాన్ చేస్తున్నాడు. ఇదిలా ఉంటే మాస్ జాతర తర్వాత రవితేజ రెండు సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. అందులో ఒకటి కిషోర్ తిరుమల దర్శకత్వంలో వస్తున్న సినిమా కాగా, మరొకటి మ్యాడ్ ఫేమ్ కళ్యాణ్ శంకర్ దర్శకత్వంలో వస్తున్న సినిమా. అయితే ఇప్పుడు కళ్యాణ్ శంకర్– రవితేజ ప్రాజెక్టుకు సంబంధించిన ఓ అప్డేట్ బయటికొచ్చింది. మ్యాడ్ సినిమా చేస్తున్న టైమ్ లోనే కళ్యాణ్ శంకర్ తన బ్యానర్ లో మూడు సినిమాలు చేసేలా నాగవంశీ అగ్రిమెంట్ చేసుకున్నారని, ఈ నేపథ్యంలోనే మాస్ జాతర టైమ్ లో కళ్యాణ్ తో రవితేజకు కథ చెప్పించి ఆ ప్రాజెక్టును ఓకే చేయించారని సమాచారం.  ఇదిలా ఉంటే రవితేజతో కళ్యాణ్ శంకర్ చేయబోయే సినిమా గురించి రీసెంట్ గా మ్యాడ్ స్క్వేర్ ప్రమోషన్స్ లో నాగవంశీ అప్డేట్ ఇచ్చారు. సూపర్ హీరో జానర్ లో సోషియో ఫాంటసీ డ్రామాగా ఈ సినిమా ఉండబోతుందని చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచారు నాగవంశీ. ఈ విషయం బయటికి వచ్చిన దగ్గర్నుంచి రవితేజ ఫ్యాన్స్ ఓ వైపు సంతోషపడుతున్నప్పటికీ, మరోవైపు టెన్షన్ పడుతున్నారు. ఇప్పటివరకు కేవలం కామెడీ ఎంటర్టైనర్లు మాత్రమే తీసిన కళ్యాణ్ శంకర్, రవితేజ లాంటి మాస్ హీరోని అది కూడా సూపర్ హీరో జానర్ లో సోషియో ఫాంటసీ డ్రామాను ఏ మేరకు హ్యాండిల్ చేయగలడని అనుమానాలు వ్యక్తం చేస్తుంటే, మరికొంత మంది ఫ్యాన్స్ మాత్రం ఈ ప్రాజెక్టు వెనుక నాగ వంశీ ఉన్నాడులే ఆయన చూసుకుంటాడని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.




# డేవిడ్ వార్నర్..ఈసారి సీక్వెల్‌లో చించేద్దాం!

నితిన్ హీరోగా శ్రీలీల హీరోయిన్‌గా వెంకీ కుడుముల దర్శకత్వంలో మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన 'రాబిన్‌హుడ్' సినిమా తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఉగాది, రంజాన్ పండుగలు ఉన్న కారణంగా లాంగ్ వీకెండ్ రాబిన్‌హుడ్ సినిమాకు కలిసి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. సినిమాకు వచ్చిన స్పందన గురించి పక్కన పెడితే ఆస్ట్రేలియన్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ పాత్ర గురించి చర్చ జరుగుతోంది. ఆయన అభిమానులు రాబిన్‌హుడ్‌లో ఆయన పాత్ర గురించి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సినిమా ప్రమోషన్ సమయంలో డేవిడ్ వార్నర్ పాత్ర గురించి ప్రముఖంగా మాట్లాడారు. తీరా చూస్తే సినిమాలో వార్నర్ పాత్ర నిండా మూడు నిమిషాలు కూడా లేదు. దాంతో ఆయన అభిమానులు యూనిట్ సభ్యులపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.  కలర్ఫుల్ గ్లామర్ తో అనసూయ హీటెక్కించే లుక్స్ క్లైమాక్స్‌లో స్టైలిష్ లుక్‌లో, స్టైలిష్‌గా ఎంట్రీ ఇచ్చిన డేవిడ్ వార్నర్ పాత్ర ఇంకాస్త ఎక్కువ ఉంటే సినిమా ఫలితం ఖచ్చితంగా వేరే ఉండేది అనే అభిప్రాయంను వ్యక్తం చేస్తున్నారు. సినిమాలో డేవిడ్ వార్నర్ పాత్రకు చాలా ప్రాముఖ్యత ఉంటుందని దర్శకుడు వెంకీ కుడుముల పదే పదే చెప్పాడు. ట్రైలర్‌లోనూ వార్నర్ షాట్స్ వేయడంతో అంచనాలు పెరిగాయి. ఆ అంచనాలను అందుకోవడంలో వెంకీ కుడుముల విఫలం అయ్యాడు. ఆయన మాట్లాడిన మాటలు, ప్రమోషన్‌లో చేసిన హడావుడితో కనీసం పది నిమిషాల నుంచి పదిహేను నిమిషాలు వార్నర్ స్క్రీన్‌పై కనిపిస్తాడని అంతా ఊహించారు. కానీ మూడు నిమిషాలు కూడా లేకపోవడంతో అవాక్కవుతున్నారు.  రాబిన్‌హుడ్ సినిమా ముగించే సమయంలో సీక్వెల్ గురించి అధికారికంగా ప్రకటన చేశారు. ఈ సినిమాకు సీక్వెల్ ఉందని ప్రకటించడం ద్వారా ఒకింత వార్నర్ పాత్రపై ఆసక్తి పెంచారు. మొదటి పార్ట్‌లో వార్నర్ పాత్రను ఆశించిన స్థాయిలో చూపించలేక పోయిన దర్శకుడు వెంకీ కుడుముల కనీసం రెండో పార్ట్‌లో అయినా వార్నర్ పాత్రను ఎక్కువ సమయం చూపించాలని కోరుకుంటున్నారు. అంతే కాకుండా మొదటి పార్ట్‌లో నితిన్ – వార్నర్‌ల కాంబోలో సన్నివేశాలు లేకపోవడం ఫ్యాన్స్‌కి నిరాశ మిగిల్చింది.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**